ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శుక్రవారం 15, సెప్టెంబర్ 2023 16 పేజీలు



# ఘనంగా పువ్వాడ జన్మదిన వేడుకలు



ఖమ్మం, ప్రభాతవార్త

సీపీఐ సీనియర్ నేత పువ్వాడ నాగేశ్వరరావు 85వ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మమత కళాశాల ఆవరణలో జరిగిన జన్మదిన వేడుకల్లో మంత్రులు హరీశ్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్‌లు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మమతా కళాశాల ఏర్పాటులో తన తండ్రి పువ్వాడ నాగేశ్వరరావు పడ్డ కష్టాలను అజయ్ మంత్రి హరీశ్‌కు వివరించారు.





## వచ్చే వర్షాకాలం నాటికి

# సీతారామ పూర్తి

అభివృద్ధి నిరోధక పార్టీలు పాలమూరు పథకాన్ని వ్యతిరేకిస్తున్నాయి

22 ఎంబీబీఎస్ సీట్లతో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది

ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్

కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేకపోయింది

గవర్నర్ ఆర్టీసీ బిల్లులు ఆపాలని చూసి విఫలమయ్యారు

రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :** వచ్చే వర్షాకాలం నాటికి సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తితో జిల్లాలో పంటల విస్తీర్ణం మరింత పెరుగుతుందని తెలిపారు. తద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. ప్రతి పక్ష పార్టీలు ప్రజలకు మంచి చేసే ప్రతి పనిని ఏదో విధంగా అడ్డుకుంటున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో నోబుల్స్‌కు గ్లోబల్స్‌కు మధ్య పోటీ జరుగుతుందని, ప్రజలు ఎప్పుడైనా నోబుల్స్‌ను కోరుకుంటారని అన్నారు. ఖమ్మం నగరంలో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి హరీష్‌రావు, పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడారు.

2వ పేజీలో...



# మెడికల్ కళాశాల ప్రారంభం

ఖమ్మం నగరంలోని పాత కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. మమత హాస్పిటల్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మమత మెడికల్ కళాశాల భవనం సిల్వర్ జూబ్లీ బ్లాక్‌ను వారు ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, మమత వైద్య విద్యా సంస్థల ఫౌండర్ పువ్వాడ నాగేశ్వరరావు 85వ జన్మదిన వేడుకలు, మమత వైద్య విద్యా సంస్థల రజతోత్సవ వేడుకల్లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా పువ్వాడ నాగేశ్వరరావు కేక్ కట్ చేశారు. అనంతరం వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

2వ పేజీలో...

# చంద్రబాబు అరెస్ట్ బాధాకరం

## మంత్రి పువ్వాడ అజయ్ కుమార్



ఖమ్మం, ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్ట్ బాధాకరమని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గవర్నర్ అనుమతి లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయడం సరికాదన్నారు. ప్రజావసరాల కోసం ముఖ్యమంత్రులు అనేక నిర్ణయాలు తీసుకుంటారని రాజకీయాల్లో కక్ష సాధింపు

## ఉన్నత విద్యకు..

# పెద్దపీట



ముఖ్యమంత్రి దార్శనికతకు నిదర్శనం

నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్ కుమార్

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :** జిల్లాకో మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నత విద్యకు పీట వేస్తున్నారని, ఇది ఆయన దార్శనికతకు నిదర్శనమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి నర్సింగ్ కళాశాలకు గురువారం శంకుస్థాపన చేశారు.

11వ పేజీలో...





# తాలిపేరుకు వరద తాకిడి

-25 గేట్లు ఎత్తివేత

-84 వేల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల

9వ పేజీలో...

# వచ్చే వర్షాకాలం నాటికి సీతారామ ప్రాజెక్ట్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అబద్ధాలను నమ్ముకుందని అన్నారు. భారత దేశంలో లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లతో తెలంగాణ మొదటి స్థానంలో ఉందని, ఖమ్మం కొత్తగూడెం జిల్లాలో కొయ్యగూడెం గోండుగూడెంలలో విద్యార్థులకు ఎంబీబీఎస్ సీట్లు వచ్చాయని, నిరుపేదలను డాక్టర్లను చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. ఒకప్పుడు తెలంగాణ ప్రాంతం కరువు పీడిత ప్రాంతంగా ఉండేదని, సీఎం కేసీఆర్ చొరవతో పంజాబ్, హర్యానను తలదన్నెలా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నెంబర్ వన్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల అధికారంలో ఉండి ఏమి చేయలేకపోయారని, మీరు అధికారంలో ఉన్న ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో చేయలేక పోతున్నారు తెలంగాణలో ఎట్లా చేస్తారని విమర్శించారు. తన్నుల సంస్కృతి మీది, టన్నుల సంస్కృతి మాది అని అన్నారు. ఏమి రాకముందే మీరు ఖమ్మంలో కుర్చీలతో కొట్లాడుకున్నారని, మత ఘర్షణలను సృష్టించి అయినా అధికారంలోకి రావాలని చూస్తారని అన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి కృష్ణ నదిలో నీళ్ల ఉన్నా లేకున్నా సీతారామ ప్రాజెక్టులో నిండుగా నీళ్ల ఉంటాయని తెలిపారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్‌ను ఖమ్మం జైల్‌లో పెడితే ఖమ్మం ప్రజలు కేసీఆర్‌ను గుండెకు హద్దుకున్నారని గుర్తు చేశారు.

నాటి ఆర్టీసీ కార్మికులు నేటి ఆర్టీసీ ఉద్యోగులు అని, మంత్రి పువ్వాడ అజయ్ నేతృత్వంలో ఆర్టీసీ ఉద్యోగుల బిల్లు ఆమోదం తెలిపిన సందర్భంగా కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రూ.2వేల కోట్లు నుండి రూ.3వేల కోట్లు సీఎం కేసీఆర్ ఆర్టీసీకి విడుదల చేశారని గుర్తు చేశారు. గవర్నర్ ఆర్టీసీ బిల్లును ఆపేందుకు ఎంతగానో ప్రయత్నించారని, కానీ ఆ బిల్లును ఆపలేక పోయారని అన్నారు.

# అంగన్‌వాడీల సమ్మెబాట



**సమస్యలు పరిష్కరించాలని డిమాండ్**

**ఉద్యోగ భద్రత కనీస వేతనం, రిటైర్మెంట్ వయసు తగ్గింపునకు డిమాండ్**

**కరకగూడెం, ప్రభాతవార్త:**
ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేస్తూ కరకగూడెం మండలంలో అంగన్ వాడీ టీచర్లు, ఆయాలు సమ్మెబాట పట్టారు. ఏళ్లతరబడి వెట్టిచాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వ కనీస వేతనాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరకగూడెం మండల కేంద్రంలో 46 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన టీచర్లు, ఆయాలు సమ్మెబాట పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహణతో పాటు ఇతర పనులను అంగన్ వాడీలతో ప్రభుత్వం చేయిస్తున్నది, అంగన్‌వాడీ కార్యకర్తలు లేని ప్రభుత్వ కార్యక్రమాలే ఉండటం లేదు. ఓటరు నమోదు కంటి వెలుగు స్వచ్ఛసర్వేక్షన్ తధితర కార్యక్రమాల్లో వారు కీలకంగా వ్యవహరిస్తున్నారని, కరోనా సమయంలో అంగన్‌వాడీలు కీలకంగా పని చేశారని అన్నిరకాల సేవలందిస్తున్న తమ న్యాయమైన డిమాండులను పరిష్కరించాలని అంగన్‌వాడీలు సోమవారం నుంచి సమ్మెకు దిగారు.

వేతనాలు పెంచాలి : అంగన్‌వాడీ టీచర్లకు ప్రభుత్వం ప్రస్తుతం నెలకు రూ.13,650 వేతనం చెల్లిస్తున్నది. మినీ అంగన్‌వాడీల టీచర్లకు, ఆయాలకు రూ.7800 ఇస్తున్నారు. అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతస వేతనం రూ.26వేలకు పెంచాలన్న ప్రధాన డిమాండ్‌తో సమ్మె చేస్తున్నారు. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ప్రస్తుతం 65 ఏళ్ల వరకు పనిచేస్తున్న నిబంధన తొలగించి, 61 ఏళ్ల వరకే పని చేసేలా సవరించాలని, స్వచ్ఛంద పదవీవిరమణ వయసు 60 ఏళ్ళకుదించాలని, డిమాండ్ చేస్తున్నారు. రిటైర్మెంట్ సమయంలో అంగన్‌వాడీ టీచర్లకు రూ.10 లక్షలు ఆయాలకు రూ.5 లక్షలు చెల్లించాలని, చివరి వేతనంలో సగం పింఛన్ ఇవ్వాలని కోరుతున్నారు..

మండలంలో 46 అంగన్‌వాడీ కేంద్రాలు : కరకగూడెం మండలంలో 46 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి ఇందులో 17 మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. టీచర్లు ఆయాలు కలిపి 92 మంది వరకు పనిచేస్తున్నారు. చిన్నారులు గర్భిణులు, బాలింతలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పోషన్ అభియాన్ కార్యక్రమాన్ని కూడా అమలు చేస్తున్నారు. గర్భిణులు బాలింతలు చిన్నారుల హాజరు వివరాలను ఎన్‌హెచ్‌టిఎస్ (న్యూట్రీషియన్ అండ్ హెల్త్ సిస్టమ్)యాప్‌లో నమోదు చేస్తున్నారు. పోషణ్ ట్రాకర్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటి కప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారు. వీటికి తోడూ ఎన్నికల విధులతోపాటు ఇతర ప్రభుత్వ శాఖల విధులను నిర్వహిస్తున్నారు. ఇన్ని సేవలు అందిసస్తున్నా ఉద్యోగ భద్రత లేదని అంగన్‌వాడీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సోనియాగాంధీ బహిరంగ సభకు తరలిరండి

**4 కోట్ల తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ అధికారాన్ని కోరుతున్నారు**

**నల్లగొండలో పోటీ చేసేది నేనే ..**

**50వేల మెజార్టీ గెలిచేది పక్కా**

**పాత్రికేయుల సమావేశంలో ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**భువనగిరి, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తెలంగాణ దేవత సోనియాగాంధీ ఈ నెల 17న హైద్రాబాద్ నగరంలో జరిగే భారీ బహిరంగ సభకు హాజరవుతున్నారని, ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు లక్షలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని టీపీసీసీ స్టార్ క్యాంపెనర్ మరియు భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం భువనగిరిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. కాంగ్రెస్ బహిరంగ సభకు వచ్చే జనాన్ని చూసి కేసీఆర్, ఆయన కొడుకు కేటీఆర్ అధికారంపై ఆశలు వదులుకోవాలని అన్నారు. తెలంగాణలో యువత రాష్ట్రం కోసం బలిదానాలు చేసుకుంటున్నారని చూసి చలించిపోయి ఆంధ్రలో పార్టీ భూస్థాపితం అవుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మహోన్నతమైన ప్రజా నాయకురాలు సోనియాగాంధీ అని ఆయన అన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే ఎప్పటికి రాకపోయి ఉండేదని అన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా సోనియాగాంధీ సభకు తరలి రావడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. గతంలో కేసిఆర్ కొంగర కలాన్‌లో రూ.500ల కోట్లు ఖర్చు పెట్టి 4లక్షల మంది రాలేదని ఎద్దేవా చేశారు. సోనియాగాంధీ పాల్గొనే సభకు 10లక్షల మంది వచ్చి విజయవంతం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పౌరుషం కావాలా .. బానిసత్వం కావాలా అంటూ మంత్రి కేటీఆర్ మాట్లాడుతున్నారని, ఎవరికి అపాయిమెంట్ ఇవ్వలేని ముఖ్యమంత్రి పెద్ద నియంత అని విమర్శించారు. కేటీఆర్ పనికిరాని ప్రకటనలు చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికలు రాగానే దళిత బంధు లాంటి పథకాలు తీసుకువస్తూ ఓట్ల గారడి కేసిఆర్ ఛేస్తున్నాడని ఎన్నిక సమీపిస్తున్న నేపథ్యంలో పాలమూరు ప్రాజెక్టు పేరుతో 23 మోటర్లలో ఒక మోటార్ మాత్రమే రేపు ప్రారంభించడానికి ఏర్పాటు చేస్తున్నారని ఎంపీ విమర్శించారు. మూడు లక్షల ఇల్లు కట్టామని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ ఇల్లును అన్ని వారి పార్టీ కార్యకర్తలకే ధారాదత్తం చేసిందని, భువనగిరి పట్టణంలో అంబేద్కర్ భవనంకు రూ.5కోట్లు కూడా ఇవ్వలేని దివాలా కోరు ప్రభుత్వం అని విమర్శించారు. కార్యకర్తలు ఎన్నికలకు సిద్ధంగా ఉండి కష్టపడి పనిచేయాలని .. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కోమటిరెడ్డి అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో అమలవుతున్న పథకాలన్ని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అమలు చేస్తుందని తెలిపారు. ఈ నెల 18న ఏఐసీసీ సభ్యులు చంద్రశేఖర్, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం కావడానికి విచ్చేస్తున్నారని తెలిపారు. విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో సమావేశం కావడానికి విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, పోతన ప్రమోద్‌కుమార్, బర్రె జహంగీర్, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, పంజాల రామాంజనేయులుగౌడ్, బీర్ల ఐలయ్య, దేవరకొండ నర్సింహాచారి, గ్యాస్ చిన్న సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ బాధాకరం

(మొదటి పేజీ తరువాయి..)

చర్యలు మంచివి కావని మంత్రి పువ్వాడ అభిప్రాయ పడ్డారు. కాగా చంద్రబాబు అరెస్ట రెండు పార్టీల మధ్య గొడవ అని మంత్రి హరీష్‌రావు అభివర్ణించారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పొదెం వీరయ్య

చర్ల ప్రభాతవార్త:




భద్రాచలం శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, ఎఐసిసి సభ్యులు పొదెం వీరయ్య భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై మొత్తం 54 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 విలువగల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. మొత్తం చెక్కుల విలువ రూ.54,06,264. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. త్వరితగతిన ఫైలు ప్రాసెసింగ్ చేయాలని, వీలైనంత ఎక్కువమంది లబ్ధిదారులకు పథకం ద్వారా లబ్ధి చేకూరే విధంగా చూడాలని, అమాయక గిరిజనులను సర్టిఫికెట్ల విషయంలో కాని, పథకాల విషయంలో గాని ఇబ్బందులకు గురి చేయవద్దని ఆదేశించడం జరిగింది.

# నెంబర్ ప్లేట్ లేని 21 వాహనాలు సీజ్..

**అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**

**మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబు**

**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :** నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేకుండా విచ్చలవిడిగా తిరుగుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు కొరడా రులిపించారు. మిర్యాలగూడ డిఎస్పి వెంకటగిరి అదేశాలతో గురువారం మిర్యాలగూడ పట్టణంలోని నెంబర్లు లేకుండా తిరుగుతున్న ద్విచక్రవాహనాలను ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్‌బాబు తమ సిబ్బందితో 21 వాహ నాలను పట్టుకొని వాటిని సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యాజమానులు చూపించిన ధృవపత్రాలను పరిశీలించి జరిమానా విధించడం జరిగిందన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్లు చేయించినట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి రోజు కూడా నెంబర్ ప్లేట్ లేని, సరైన ధృవత్రాలు లేని వాహనాలు కూడా సీజ్ చేయడం జరుగుతుందన్నారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై తిరుగుతున్న అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉంటూ వారి సమాచారాన్ని ప్రజలకు, పోలీస్ వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు సుమాన్, రాజుయాదవ్, హోంగార్డ్ కోడిరెక్క కిరణ్‌కుమార్, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుద్ఘాతంతో బాలుడు మృతి



**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** విద్యుద్ఘాతంతో ఏడాది వయస్సు కలిగిన బాలుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని రామలక్ష్మీపురం గ్రామ ంలోని ఎస్సీ కాలనీలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పాముల వెంకట నారాయణ చిన్న కుమారుడు బిట్టు(1) గురువారం ఉదయం ఇంట్లో ఆడుకుంటూ విద్యుత్ షాక్‌తో మృతి చెందాడు. వెంకటనారాయణ తండ్రి గతేడాది అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పటి నుండి కుటుంబానికి పెద్ద దిక్కు కోల్పోయి అన్నీ తానై కుటుంబాన్ని పోషిస్తున్న సమయంలో కుమారుడు మృతితో కుటుంబంలో తీవ్ర విషాదఛాయలు అలుముకున్నాయి. వెంకటనారాయణ కుటుంబం కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కనీసం ఉండడానికి ఇల్లు కూడా సరిగా లేకపోవడంతో ప్రభుత్వం తరపున కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామ పెద్దలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ప్రమాదకరంగా అప్పారావుపేట మూల మలుపు

## - నిత్యం ప్రమాదాలకు గురౌతున్న వాహనాలు-భయాందోళనలకు గురౌతున్న గ్రామస్థులు

దమ్మపేట, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త): మండల పరిధిలోని అప్పారావుపేట గ్రామ మూల మలుపు ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ఈ మార్గం గుండా వందలాది వాహనాలు ప్రయాణిస్తున్న నేపధ్యంలో ప్రమాదకరంగా ఉన్న మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడుతున్నాయి. దీంతో ఆ ప్రాంత వాసులు తీవ్ర భయాందోళనలకు గురౌతున్నారు. అప్పారావుపేటలో పామాయిల్ కర్మాగారం ఉన్న నేపథ్యంలో ఇతర ప్రాంతాల నుండి నిత్యం రైతులు ట్రాక్టర్ల ద్వారా గెలలను ఫ్యాక్టరీకి తీసుకువెళ్తూ ఉంటారు. అయితే గ్రామ ప్రధాన రహదారిపై వేగ నియంత్రణకు సంబంధించి స్పీడ్ బ్రేకర్లు లేక పోవడంతో ట్రాక్టర్ డ్రైవర్లు మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతు



న్నారు. వేగంగా ట్రాక్టర్లను పోనిస్తున్న నేపధ్యంలో మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడుతున్నాయి. ఈ సంఘటనలో డ్రైవర్లు స్వల్ప గాయాలతో బయట పడుతున్నప్పటికి స్థానికులకు మాత్రం ప్రాణసంకటంగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉంటుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. దీంతో మలుపు ప్రాంతంలో ఉంటున్న ప్రజలు బిక్కు బిక్కు మంటూ దేవుడిపై భారం మోపుతూ గడపాల్సిన పరిస్థితి. ఈ క్రమంలో కొందరు గ్రామస్థులు మాట్లాడుతూ అప్పారావుపేట కర్మాగారానికి వెళ్ళే ప్రధాన రహదారి కావడంతో నిత్యం అనేక వాహనాలు ఇటువైపుగా వెళ్తుంటాయని అయితే గ్రామ రహదారికి ఆనుకొని మా గృహాలు ఉండటం అంతే కాకుండా ఈ రహదారిపై వేగ నియంత్రణకు సంబంధించి ఎటువంటి చర్యలు చేపట్టక పోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుం దోనని నిత్యం భయపడాల్సి వస్తుందని వాపో తున్నారు. అధికారులు స్పందించి ఈ మార్గంపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

# వైరాలో ఫోన్ పేతో మోసం

వైరా, సెప్టెంబర్14,(ప్రభాతవార్త): వైరాలో ఓ కిరాణా వ్యాపారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని ఓ ఆగంతకుడు రూ.99వేలు నగదును చాకచక్యంగా కాజేశాడు. వైరాలోని మధిర రోడ్డులో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రధాన గేటుకి ఎదురుగా కిరాణా వ్యాపారం నిర్వహిస్తున్న సిరిపురపు సత్యనారాయణ కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఓ ఆగంతకుడు కిరాణా దుకాణానికి వచ్చి సరుకులు కొనుగోలు చేసి ఫోన్‌పే చేస్తానని చెప్పి పలుమార్లు కలవడం లేదని, దుకాణదారుని ఫోన్ తీసుకొని మరో వ్యక్తితో మాట్లాడినట్లు నటిస్తూ వ్యాపారి సెల్‌లోని మొదలు ఒక రూపాయి, తర్వాత రూ.99వేలను తన ఫోన్‌కు బదిలీ చేసుకొని ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు. సెల్ వాడకంపై సరైన అవగాహన లేని సత్యనారాయణ తర్వాత చూసుకొని మోసానికి గురయ్యానని తెలుసుకొని వైరా పోలీసులను ఆశ్రయించగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అంగన్వాడీ టీచర్లు గ్రామాల్లో మొదటి గురువులు

కామేపల్లి, (ప్రభాతవార్త): అంగన్వాడీల సేవలను గుర్తించి సమస్యలను సత్వరమే పరిష్కరించి సర్కార్ చిత్తశుద్ధిని చాటుకోవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, కామేపల్లి సద్భీటీస్ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్, మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు.

కామేపల్లి మండలం కొత్త లింగాల క్రాస్ రోడ్‌లో అంగన్వాడీలు నిర్వహిస్తున్న 4వ,రోజు సమ్మెకు మద్దతుగా దీక్ష శిబిరానికి గురువారం చేరుకుని మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గ్రామాల్లో మొదటి గురువులు అన్నారు. వారిపై భరోసాతో తల్లిదండ్రులు ఎవరి పనులు వారు నిర్భయంగా చేసుకోగలుగుతున్నారని, పిల్లలు



పోషణ మొదలుకొని పిల్లలకు విద్యపై ఆసక్తి కలిగేలా శ్రద్ధ తీసుకోవడంలో అంగన్వాడీల పాత్ర విస్మరించలేనిదన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, డి.రామకృష్ణ, సర్పంచ్ కిన్నెర నాగయ్య, ఉప సర్పంచ్ భూక్యా శ్రీరాములు, బీసీ సెల్ అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలా వెంకటేశ్వర్లు, దస్తగిరి, నల్లమోతు వెంకట నర్సయ్య, మాలోత్ భావుసింగ్, మాలోత్ ప్రేమ్, అశోక్, రాము, వెంకటేష్, సిఐటియు జిల్లా నాయకులు నరేందర్, సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, మండల కార్యదర్శి అంబటి శ్రీనివాసరెడ్డి, బదావత్ శ్రీను, ఏర్పుల శాంతయ్య, అంగన్‌వాడి ప్రాజెక్టు అధ్యక్షురాలు దుగ్గి పాపారాణి, కార్యదర్శి నాగమణి, ఆదిలక్ష్మి, విజయకుమారి, ఎన్‌డీ జిల్లా నాయకులు కోలా లక్ష్మీనారాయణ, వెంకటలక్ష్మీ, స్వరూప, వెంకటమ్మ, పద్మావతి, బేబి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన వృత్తి దారులకు చేయూత



సత్తుపల్లి, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త): రాష్ట్రంలో కుల వృత్తులు చేసుకొని జీవించే బీసలకు ఆర్థికంగా అండగా, నిలిచేందుకు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విశ్వకర్మ యోజన పథకాన్ని ఈనెల 17న ప్రారంభిస్తున్న సందర్భంగా తెలంగాణ కుమ్మరి సంఘం 880/2014 రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది. గురువారం హైదరాబాదులో జరిగిన సమావేశంలో రాష్ట్రశాఖ లీగల్ అడ్వైజర్, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ మలికంటి వెంకన్న మాట్లాడుతూ విశ్వకర్మ యోజన పథకంతో చేతి వృత్తి దారుల జీవితాల్లో ఆర్థికంగా వెలుగులు వస్తాయని అన్నారు. ఈనెల 17న రూ. 13 వేల కోట్లతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విశ్వ కర్మ యోజన పథకాన్ని ప్రారంభిస్తున్న సందర్భంగా చేతి వృత్తి దారులు అనే అంశం ప్రభావం సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా కులవృత్తి దారుల అభివృద్ధి సంక్షేమానికి వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు శిక్షణా పరిశోధనా ఉత్పత్తులు నాణ్యతను పెంపొందించుకోవచ్చని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి అనీల్ కుమార్ అన్నారు. గ్రామీణ చేతి వృత్తులు వారికి రాయితీ రుణాలు మంజూరు చేయడం వల్ల నాయిబ్రాహ్మణ, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, చేనేత ఇతర కుల వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ అవసరమైన పనిముట్లు, యంత్రాల కొనుగోలుకు రూ. 15 వేలు ఉచిత ఆర్థిక సాయం అందించడం హర్షించ దగిన విషయమన్నారు. ఈ విశ్వకర్మ పథకం చేతి వృత్తుల వారికి ఆర్థికంగా పరిపుష్టి చెందుతూ వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఆ శాఖ రాష్ట్ర అధ్యక్షులు నేధునూని కనకయ్య అన్నా రు. స్కిల్ డవలప్మెంట్, చేతి వృత్తుల ఆర్థిక పునర్జీవనం జరుగుతుందని, చేతి వృత్తిదారులలో ఆత్మ విశ్వాసం పెర పెరుగుతుందని ఆ సంఘంకోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షు లు ఎ. వెంకన్న, జె. ప్రవీణ్ కుమార్, ఎం. కుమార్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు కె. శంకర్, నాంపల్లి శంక ర్, ఉపాధ్యక్షులు శ్యామ్ సుందర్, ధరణిధర్, వెంకటేశ్వర్లు, ఆ సంఘం రాష్ట్ర యూత్ విభాగం అధ్యక్షులు కాపురారం కృష్ణ పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పురుగుల మందు తాగి వ్యక్తి బలవన్మరణం



చండ్రుగొండ, సెప్టెంబర్ 14 - (ప్రభాతవార్త): చండ్రుగొండ మండలం మంగయ్యబంజర గ్రామానికి చెందిన బూరుగు రాజేంద్ర (40) పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై మాచినేనరి రవి గురువారం చెప్పారు. ఎస్సై కథనం ప్రకారం... మృతుడు రాజేంద్రకు ఇద్దరు సంతానం, కుమార్తె నీల ఎవరికి చెప్పకుండా మహబూబాబాద్‌కు చెందిన ఇద్దరు పిల్లలున్న వ్యక్తిని 15 రోజుల క్రితం వివాహం చేసుకుంది. అప్పటి నుంచి మృతుడు మద్యానికి బానిసైపోయాడు. మనస్థాపానికి గురైన వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కొత్తగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. గురువారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. భార్య సుజాత, కొడుకు దినేష్‌లు ఉన్నారు. కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాపునత చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



కారేపల్లి, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త): సింగరేణి మండల పరిధిలోని కొత్త తండాకు చెందిన బాదావత్ లక్ష్మణ్ (55) అనే వ్యక్తి గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... మృతుడి భార్య లక్ష్మీ కథనం ప్రకారం కొత్త తండాకు చెందిన లక్ష్మణ్ గత కొంతకాలం నుండి శ్వాసకోశిత సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వైద్యం చేయించిన తగ్గలేదన్నారు. తమ ఆర్థిక పరిస్థితి బాగోలేక మరోవైపు వ్యాధి తగ్గకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురి కావడంతో జీవితంపై విరక్తి చెంది గురువారం చేను వద్ద 8గంటల సమయంలో పురుగుల మందు త్రాగి అపస్మారక స్థితిలో ఉండగా మేకలు కాసే వ్యక్తి గమనించి సమాచారమివ్వగా వెంటనే ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు కలరు. మృతుని భార్య బడవత్ లక్ష్మీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువు 30 వరకు పొడిగింపు

సత్తుపల్లి, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త): డా. బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విదాలయంలో 2023 -24 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు ధరఖాస్తు తేదీని ఈ నెల 30 వరకు పొడిగించినట్లు కళాశాల జేవీఆర్ కళాశాల అధ్యయన కేంద్ర సమన్వయకర్త పల్లా శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించిన వివరాల కోసం సెల్ : 7382929742 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## రైతులతో మాట్లాడిన ఆర్డిఓ



తల్లాడ, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త): మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో నేషనల్ హైవే రైతు బాధితులతో కల్లూరు ఆర్డీఓ అశోక్ చక్రవర్తి మాట్లాడారు. నేషనల్ హైవేకు సంబంధించి భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించగా నలుగురు రైతులకు డబ్బులు చెల్లించకపోవడంతో పనులను నిలిపివేశారు. దీంతో కల్లూరు ఆర్డీఓ అశోక్‌చక్రవర్తి తల్లాడ తహశీల్దార్ వి. రవికుమార్ గురువారం లక్ష్మీపురం వెళ్ళి రోడ్డుకు సంబంధించి భూములు కోల్పోయిన రైతులతో మాట్లాడారు. ఆ భూములకు సంబంధించి మీ దగ్గర ఏఏ ఆధారాలున్నాయి అని రైతులను ప్రశ్నించారు. అనంతరం సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డితో మాట్లాడారు. ఆయన కూడా రైతులు భూములు కోల్పోయారని వారికి నష్టపరిహారం రాలేదని తహశీల్దార్ ముందు వాపోయారు. అనంతరం తెలగారం గ్రామంలో వివాదంగా ఉన్న డంపింగ్ యార్డును పరిశీలించారు.




## అపరిశుభ్రత వాతావరణం వల్లనే వ్యాధులు

చర్ల, ప్రభాతవార్త :



అపరిశుభ్రత వాతావరణం వల్లనే వ్యాధులు ప్రబలుతున్నాయని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డీఎం అండ్ హెచ్‌వో శిరీషా అన్నారు. చర్ల మండలంలోని కొత్తపల్లి గ్రామంలో రోజురోజుకు జ్వర పీడితులు అధికమవ్వడంతో ప్రత్యేక వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరాన్ని ఆమె సందర్శించి గ్రామస్తులకు తగు సూచనలు చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మరుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలో పలు వీధులను కలియ తిరిగి పరిసరాలను పరిశీలించారు. అనంతరం చర్ల పీహెచ్‌సీని సందర్శించి వైద్య చికిత్సలపై ఆరా తీశారు. త్వరలోనే పూర్తి స్థాయి వైద్యచికిత్సలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆమె వెంట డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో రాజ్‌కుమార్, కొయ్యూరు వైద్యాధికారి డా.శ్రీధర్, డీపీఎంవో చింతా సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఉచిత ఆహారం పంపిణీ కార్యక్రమం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో గురువారం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆద్వర్యంలో ఉచిత ఆహారం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆసుపత్రిలోని పేషెంట్‌లకు, సహాయకులకు ఉచిత భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ముఖ్యఅతిధులుగా భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, ఏరియా ఆసుపత్రి ఆర్‌ఎంవో రాజశేఖర్ పాల్గొని వారి చేతులమీదుగా ఫ్రీ ఫుడ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రతి నెల ఆహారాన్ని ఉచితంగా అందించడం అభినందనీయమని అన్నారు. అవసరం ఉన్న ప్రతి చోట ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అబ్దుల్ కలాం, ఫౌండేషన్ అధ్యక్షులు మస్తాన్, ఉస్మాన్, ఇమామ్, అలీ, అమీర్ మైదీన్, ఖాయం పాషా, సాంబ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దినోత్సవం వేడుకలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



హిందీ దినోత్సవాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులు హిందీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హిందీ అద్యాపకుడు పి.శ్రీనివాసరావును శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా హిందూ భాష గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. దేశ ఐక్యత కాపాడడం కోసం బాషకు ఉన్న ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ, విద్యారంగం పట్ల నిర్లక్ష్యం తగదు

**-టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి సమ్మయ్య**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:




గిరిజన సంక్షేమ విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య విధానాన్ని విడనాడాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి సమ్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గిరిజన విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు జిల్లాల అధ్యక్షులు బి.రాజు అధ్యక్షతన ఐటీడీఏ భద్రాచలం కార్యాలయం ముందు చేపట్టిన నిరసన ప్రదర్శనను ఆరంభించి మాట్లాడుతూ.. ఈనాటికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 3 అమలుపై స్పష్టతను ఇవ్వలేకపోతుందని, గిరిజన ప్రాంతాలలో నియామకాలు, పదోన్నతులు గిరిజనులకే దక్కాలని, గిరిజన నిరుద్యోగులను, ఉద్యోగులను సంతృప్తి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం గౌరవ సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనంలో మొక్కుబడిగా రివ్యూ పిటిషన్ వేసి చేతులు దులుపుకున్నదని, ఈ విషయంలో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 100 శాతం నియామకాలు, పదోన్నతులకు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని, వారికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బదిలీలు పదోన్నతుల షెడ్యూలు విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు హాస్టల్ అదరపు విధుల నుండి మనహాయింపు ఇచ్చి వారిని బోధనకు పరిమితం చేయాలలని, కన్వర్టెడ్ ఆశ్రమ స్కూళ్లకు కొత్త పోస్టులు మంజూరు చేయాలని, సూపర్ న్యూమరరి పోస్టులన్నింటిని రెగ్యులర్ చేయాలని, ఉపాధ్యాయులకు రెసిడెన్షియల్ పాఠశాలల ఉపాధ్యాయుల స్కేల్‌లను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్య రంగాలను అనుత్పాదక రంగాలుగా భావించి వదిలించుకోవడంలో భాగంగా ఈ రెండు రంగాల పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించి పరోక్షంగా ఈ రెండు రంగాలలో ప్రైవేటు, కార్పొరేట్ శక్తుల అభివృద్ధికి ఊతమిస్తుందని అన్నారు. ధర్నా అనంతరం ప్రాజెక్టు అధికారికి సమస్యలతో కూడిన మెమోరాండం సమర్పించారు. ఆర్‌టిల సంఘ నాయకులు జి.రవికుమార్, పిడిఎస్‌యు డివిజన్ నాయకులు ఎం.శివ ప్రశాంత్, సిపిఐ(ఎంఎల్)ప్రజాపంథా డివిజన్ నాయకులు కొండా చరణ్ ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రాజు, జి.హరిలాల్, జిల్లా కమిటీ సభ్యులు జె.రాంబాబు, టి.సత్తిబాబు, పి.గంగరాజు, వి.సరియా, బి.రమేష్, డి.ఉమాదేవి, ఎస్.కృష్ణబాబు, ఏ.రామ్‌చంద్, బి.బాలు, బి.ప్రసాద్‌రావు, కె.మాధవరెడ్డి, కె.వెంకటేశ్వర్లు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెవిలో పువ్వులతో అంగన్వాడీ టీచర్ల నిరసన

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ టీచర్లూ, హెల్పర్లు చెపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి 4వ రోజుకి చేరుకుంది. సమ్మెలో భాగంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో చెవిలో పువ్వులు పెట్టుకొని ధర్నా నిరసన వ్యక్తం చేసి, ప్రభుత్వం ఇస్తానంటున్న ఆసరా పెన్షన్ మా కొద్దని, చివరి జీతంలో సగం పెన్షన్‌గా ప్రకటించాలని, మా సమస్యలు పరిష్కరించాలని డిఆమండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు వేసిన తాళ్లాలు పగలగొట్టి, అధికారులు వేరే తాళ్లాలు వేస్తున్నారని, ఇది మంచి పని కాదని, ఇందుకు బదులుగా మా సమస్యలను రిష్కరిస్తే వెంటనే సమ్మె విరమిస్తామని అన్నారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియజేసి మాట్లాడుతూ.. సమ్మె ఇంకా ఉధృతం కాకముందే జాక్ నాయకులతో చర్చలు జరిపి సమ్మెకు పరిష్కారం చూపాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకులు అబీదా, రాయల వెంకటేశ్వర్లు, బయ్య రాము, సిఐటియు మండల కన్వీనర్ తిరుపతిరావు సమ్మె సంఘీభావం తెలియజేశారు. సమ్మెలో 100 మంది అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::



మండలంలోని కళ్యాణలక్ష్మి పథకం ద్వారా లబ్ధిదారులకు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య చేతులమీదుగా చెక్కులు పంపిణీ చేశారు. దుమ్ముగూడెం తహసిల్దార్ కార్యాలయం వద్ద కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ముఖ్య అతిధిగా హాజరై 83 మంది లబ్ధిదారులకు రూ.83,09,628ల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. కళ్యాణలక్ష్మి పథకం ద్వారా ధరఖాస్తు చేసుకున్న వారి ఫైల్‌ను త్వరిత గతిన పంపినట్లు అయితే వీలైనంత త్వరగా లబ్ధిదారులకు అందేలా చర్యలు చేపడతామని, గిరిజనులకు సర్టిఫికేట్‌ల జారీ విషయంలో కానీ, పథకాలు ఎంపికలో కానీ అలసత్వం వహించవద్దని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేసులక్ష్మి, దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, డీటీ మణీధర్, పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలకు చేయూత

సారపాక, ప్రభాతవార్త:



మండలంలోని సారపాక గ్రామం పరిధిలో ఐటీసీ బంగారు భవిష్యత్ బంధన్ సంస్థ ఆధ్వర్యంలో ఒంటరి మహిళలకు వాళ్ల స్వతహాగా చిరు వ్యాపారం చేసుకునే విధంగా 25 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 8400 చొప్పున రెడీమెడ్ ఐటమ్స్, బట్టల దుకాణం, కిరాణా ఐటమ్స్, లాండ్రి, ఫ్యాన్స్ ఐటమ్స్, వెజిటేబుల్స్, పండ్లు, చికెన్ షాప్, ఫుట్వేర్, డ్రై ఫిష్, కుట్టు మిషన్లు సహాయం చేయడం జరిగింది. ఒంటరి మహిళలు స్వతహాగా వారి కాలం మీద వారు నిలబడే విధంగా సమాజంలో ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి ఐటీసీ బంగారు భవిషన్యత్ బంధన్ సంస్థ ద్వారా ప్రోత్సహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బంధన్ ప్రోగ్రాం ఆఫీసర్ దీపక్ మాట్లాడుతూ.. ఒంటరి మహిళల అభివృద్ధికి మా సంస్థ సహకారాలు అందిస్తుందని తెలియజేశారు. 25 మంది లబ్ధిదారుకులకు రూ.2,10,000 లబ్ధి పొందారని, ఒంటరి మమిళలు ఆర్థికంగా, సామాజికంగా వారు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిసి ఎమ్మెస్ కేపీఓ సుచిత్ర, బంధన్ ప్రోగ్రాం ఆఫీసర్ దీపక్, బంధన్ ఏరియా కోఆర్డినేటర్ ఉత్తం మరిజిత్, బంధన్ టిఎల్ నాగరాజు, ఇరవెండి సరనంచ్ కొరస లక్ష్మి, కోయగూడెం సర్పంచ్ తుపాకుల రామలక్ష్మి, సిబ్బంది శరత్, నాగేంద్రబాబు, అంబేద్కర్, ప్రవీణ్‌కుమార్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయభేరి సభను విజయవంతం చేద్దాం

**-టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్**



చర్ల ప్రభాతవార్త:

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నేతృత్వ ంలో నిర్వహించే కాంగ్రెస్ విజయభేరి సభకు అఖిల భారత అగ్రనేత, తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ ముఖ్యఅతిధిగా విచ్చేస్తున్న సందర్భంగా హైదరాబాద్ తుక్కగూడల 17న జరగను న్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని టీపీసీసీ సభ్యులు నల్లపు దర్గాప్రసాద్ కోరారు.

# గులాబీ గూటికి ఎర్రుపాలెం జెడ్పీటిసి

## -మంత్రి హరీష్‌రావు సమక్షంలో పార్టీలో చేరిక

ఎర్రుపాలెం (ప్రభాతవార్త):
ఎర్రుపాలెం మండల జడ్పీటిసి శీలం కవిత తిరిగి బిఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో గురువారం చేరారు. మాజీ ఎంపీ ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎన్నికల కమిటీ కో.కన్వీనర్ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అనుచరులలో ఒకరైన ఈమె ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆ పార్టీలో నెలకొన్న గ్రూపుల ఆసమన్వయంతో ఇమడలేక జిల్లా రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామ నాగేశ్వరావు, ఎమ్మెల్సీ తాతా మధు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగా కమల్‌రాజు, రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్



చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు, చావ రామకృష్ణ, జిల్లా నాయకులు శీలం వెంకటరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో జడ్పిటిసి చేరారు. ఈ సందర్భంగా మండలంలో జడ్పిటిసి సభ్యురాలుగా తనకు గతంలో అభివృద్ధి పనుల కేటాయింపులో జరిగిన లోపాలను మంత్రి దృష్టికి ఆమె తీసుకువెళ్లారు. పలు అభివృద్ధి పనులకు



సంబంధించిన ప్రతిపాదనలను జిల్లా ప్రజాప్రతినిధుల సమక్షంలో మంత్రి హరీష్‌రావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, భీమవరం గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నబాబు, మురళి, మాజీ సర్పంచ్ బహుదూర్ తదితరులు పాల్గొన్నారు.




## అర్హులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలి



బోనకల్, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త
మండలంలో అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట బగురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతలచెర్వు కోటేశ్వరరావు మాట్లాడుతూ అధికార పక్షం కార్యకర్తలకు గృహలక్ష్మి, దళిత బంధు, మైనార్టీ బంధు ఇస్తున్నారని, నిజమైన అర్హులకి ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు గ్రామసభల ద్వారా నిజమైన లబ్దిదారుల ఎంపిక జరగాలని, అలా జరగకుండా అధికార పక్షం వారికి అనుకూలమైన వారికి, అర్హత లేని వారికి సంక్షేమ పథకాలు ఇస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ప్రభుత్వ అధికారులు ఇక నుంచి న గ్రామ సభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ ధర్నాలో సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరావు, ఎంపిపి కంకణాల సౌభాగ్యం, మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, ఎంపిటీలు, సర్పంచులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి కృషిచేసింది 'భట్టి'నే

## -అభివృద్ధి పేరుతో బిఆర్ఎస్‌నేతల ప్రచారాలు- నేతలకు 'కమీషన్ల'తోనే పథకాల మంజూరు

మధిర, సెప్టెంబర్14(ప్రభాతవార్త
మధిర పట్టణాన్ని మున్సిపాలిటీగా మార్పుచేసి అభివృద్ధికి కృషిచేసింది శాసనసభ్యుడు సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్కనేని కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకురాలు, భట్టివిక్రమార్క సతీమణి మల్లునందిని అన్నారు. గురువారం మధిరలోని పలువార్డుల్లో స్థానిక నాయకులతో, కార్యకర్తలతో బూత్‌స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. నందిని మాట్లాడుతూ అభివృద్ధికై మధిరను మున్సిపాలిటీ చేస్తే దానిని ఆసరా చేసుకుని ప్రజలను పీడించి పన్నులు వసూలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమపథకాల లబ్దిదారుల ఎంపికతో పాటు ఏపని కూడా కమీషన్లు లేనిదే జరుగని పరిస్థితి ఉన్నదని విమర్శించారు. అభివృద్ధి చేసామంటూ బిఆర్ఎస్ నాయకులు చేసుకుంటున్న ప్రచారం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని, పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని, అంతర్గతరహదారులు



చిన్నవర్షాలకే బురదమయంగా మారుతున్నాయని, పైపులైన్లకోసం తవ్విన రోడ్లు మరమ్మత్తులు చేసే పరిస్థితిలేదని విమర్శించారు. పట్టణంలో 15రోజులుగా తాగునీటి సమస్య ఉన్నా స్పందించే వారే లేకుండా పోయారన్నారు. కాంగ్రెస్‌ప్రభుత్వ కాలంలోనే మధిర పట్టణంలో, నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు, వందపడకల ఆసుపత్రికి అనుమతులు మంజూరుచేయించిన ఘనత భట్టివిక్రమార్కదన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం నాడు శంకుస్థాపనలు చేసిన పనులకు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని విమర్శించారు. పథకాల మంజూరులో కమీషన్లు తీసుకుంటున్న విషయాన్ని స్వయంగా సిఎం కెసిఆర్ ఒప్పుకున్నారన్న ఆమె అవినీతిలో మునిగిపోయిన గులాబీపార్టీని గద్దెదించడమే లక్ష్యంగా ప్రజలున్నారన్నారు. రానున్నది కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అని, ప్రజలకు సంక్షేమంతో పాటు అభివృద్ధిని అందించే సత్తా కాంగ్రెస్‌కే ఉన్నదని, భట్టివిక్రమార్కను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమెకోరారు. ఈనెల17న తుక్కుగూడలో తలపెట్టిన బహిరంగసభకు సోనియాగాంధి, రాహూల్, ప్రియాంకగాంధిలు రానున్నారని ఈసభకు విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మిర్యాలరమణ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, జహంగీర్, గుండెమెడబాలాజీ, ఎ ంరిరహీంమిర్యాలకాశీ, తూమాటినవీన్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, రాజేంద్ర, వెంకటరమణ, బాజీ, సంపసాలరామకృష్ణ తదితరులున్నారు.

## సిడిపిఓ కార్యాలయాన్ని ముట్టడించిన అంగన్వాడీలు

మధిర, సెప్టెంబర్14(ప్రభాతవార్త



అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్‌చేస్తూ సిఐటియు, ఎఐటియుసి సంఘాల రాష్ట్రకమిటీల పిలుపుమేరకు గురువారం సిడిపిఓ కార్యాలయాన్ని ముట్టడించారు. గడిచిన నాలుగురోజులుగా తమ న్యాయమైన సమస్యల సాధనపై సమ్మెబాటతో నిరసనలు చేస్తున్న అంగన్‌వాడీలు ప్రాజెక్టు పరిధిలోని వైరా, మధిర, బోనకల్, ఎర్రుపాలెం, మధిర ఉద్యోగులు ముట్టడిలో పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్‌పై కెసిఆర్ వైఖరి వెల్లడించాలి



మధిర, సెప్టెంబర్14(ప్రభాతవార్త
తెదెపా జాతీయ అధ్యక్షుడు మాజీ సిఎం చంద్రబాబుపై ఏపి ప్రభుత్వం అక్రమ కేసులను బనాయించి అరెస్ట్‌చేయడం పట్ల తెలంగాణరాష్ట్ర సిఎం కెసిఆర్ బిఆర్ఎస్‌పార్టీ వైఖరిని వెల్లడించాలని నాయకులు డిమాండ్‌చేసారు. జిల్లా ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు, రాష్ట్ర నాయకుడు చేకూరిశేఖర్‌బాబు, వేమూరిసునీల, మార్నేడిపుల్లారావు, వంగాలరామకోటి, కృష్ణారావు, బెంజిమెన్ లు గురువారం మాట్లాడుతూ జాతీయ రాజకీయపార్టీలు నాయకులు బిజెపి ప్రభుత్వ మద్దతుతోనే అరెస్ట్‌లకు తెరతీసారని, దీనిని ఖండిస్తూ పలువురు ముఖ్యమంత్రులు, మాజీ సిఎంలు అభిప్రాయం వ్యక్తంచేసారని, ఈవిషయమై సిఎం కెసిఆర్ స్పందించకపోవడం బాదాకరమన్నారు.

## ముగిసిన స్వామివారి వార్షికపవిత్రోత్సవాలు

మధిర, సెప్టెంబర్14(ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవాలయంలో నాలుగురోజులుగా నిర్వహిస్తున్న వార్షిక పవిత్రోత్స వాలు గురువారం ముగిసాయి. వేదపం డితులు శ్రీనివాసుల వెంకట లక్ష్మీనారాయణాచార్యులు, రామాచార్యులతో పాటు అర్చకస్వాముల ఆధ్వర్యంలో శాంతికళ్యాణం, మహాపూర్ణాహుతితో వైదికవైఖానస ఆగమనశాస్త్ర ప్రకారం నిర్వహించిన ఈకార్యక్రమాలలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయకమిటి అధ్యక్షుడు పల్లపోతుప్రసాదరావు, కమిటి సభ్యులు, ఇవో సిహెచ్.రామకోటేశ్వరరావులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## బిఆర్ఎస్‌ను విమర్శించే అర్హత నందినికి లేదు

### -ఎమ్మెల్యేనిధులను కూడా వినియోగించని భట్టి

మధిర, సెప్టెంబర్14(ప్రభాతవార్త
నల్ల కళ్ళఅద్దాలతో కార్లలో తిరిగే కాంగ్రెస్‌నాయకులకు మల్లునందినికి బిఆర్ఎస్‌పార్టీ ప్రభుత్వం చేసే అభివృద్ధిపై విమర్శలుచేసే అర్హతలేదని పట్టణ అధ్యక్షకార్యదర్శులు కనుమూరివెంకటేశ్వరరావు, అరిగెశ్రీనువిమర్శించారు. మధిర నియోజకవర్గానికి ఎమ్మెల్యే కోటా కింద వచ్చే నిధులను కూడా భట్టివిక్రమార్క వినియోగించలేదన్నారు. మధిర మున్సిపాలిటీని కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేస్తున్నామని, అది కాంగ్రెస్‌నాయకులకు కనిపించకపోవడం సిగ్గుచేటన్నారు.

## కాంగ్రెస్ విజయభేరికి తరలిరండి

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 14, ప్రభాతవార్త



ఈనెల 17 వ తేది హైదరాబాద్‌లోని తుక్కుగూడలో జరగనున్న కాంగ్రెస్ విజయభేరి భారీ బహిరంగసభకు మండలం నుండి కాంగ్రెస్ అభిమానులు తరలి రావాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు వనమా గాంధీపిలుపు నిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఈ విజయ భేరి సభకు అఖిల భారత కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీతో పాటు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖార్గే ముఖ్య అతిదిలుగా హాజరవుతున్నారని, తొమ్మిది సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయటానికి, అలాగే గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్దినివివరిస్తూ వచ్చే ఎన్నికలలో కేంద్ర, రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు యొక్క ఆవశ్యకతనువివరించనున్నారన్నారు. తెలంగాణా ఇచ్చిన సోనియమ్మ ఋణం తీర్చుకోవటానికి మండలం నుండి అధిక సంఖ్యలోఅభిమానులు, కార్యకర్తలు హాజరై కాంగ్రెస్ బలం చూపించాలన్నారు.

## నేడు కొమ్మినేపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను సందర్శించనున్న కేంద్ర బృందం

కామేపల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త:
జాతీయ నాణ్యత హామీ ప్రమాణాలకు అనుగుణంగా కామేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కొమ్మినేపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్‌ను తీర్చిదిద్దారు.ఆ కేంద్రమును కేంద్ర బృందం శుక్రవారం సందర్శించనున్నట్లు డాక్టర్ నెల్లూరి చందన గురువారం తెలిపారు.




# అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ

**- ప్రచారం చేసిన ఎడవల్లి కృష్ణ**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 8,9,10 వార్డుల్లో పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కల్లేపల్లి రాజా ఏర్పాటు చేసిన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యశ్రీ పథకం ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల సహాయం, అంబేద్కర్ అభయహస్తం కింద ఎస్సీ,ఎస్టీ కుటుంబానికి రూ.12 లక్షలు అందిస్తుందని, వెనుకబడిన వర్గాల విద్యార్థులందరికీ ఫీజ్ రియంబర్స్‌మెంట్ చేయూత పథకం ద్వారా ప్రతీ నెలా నాలుగువేల రూపాయలు పేద బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే జరుగుతుందన్నారు. బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, పల్లపు వెంకటేశ్వర్లు, సారంగపాణి, జెట్టి మోహన్, హరిసింగ్, వాలీ, మేకల హరీష్‌లు ఉన్నారు.



## అభివృద్ధి పేరుతో విధ్వంసానికి పాల్పడుతున్న మున్సిపల్ శాఖ

**- ప్రజలను నిర్వాసితులు చేసే చర్యలు మానుకోండి**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*



రోడ్ల విస్తరణ చేపడుతూ అభివృద్ధి పేరుతో మున్సిపల్ శాఖ అధికారులు విద్వంసానికి పాల్పడుతూ గృహ యజమానులను, వ్యాపారస్తులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా అన్నారు. పట్టణ పరిధిలోని లేపాక్షి తాటిపల్లి రోడ్‌లు చేపడుతున్న విస్తరణ పనులను బాధితుల అభ్యర్థన మేరకు గురువారం సీపీఐ నేతలు, కౌన్సిలర్ల బృందం పరిశీలించింది. విస్తరణ జరుగుతున్న తీరుపై బాధితులను అడిగి తెలుసుకుఆన్నరు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడినడ, మాచర్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, బాజోజు రవికుమార్‌లు పాల్గొన్నారు.



## అండర్‌బ్రిడ్జి ప్రమాద మృతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*



పట్టణ నడిబొడ్డునలోని అండర్ బ్రిడ్జి మూల మలుపు వద్ద బుధవారం రాత్రి జరిగిన ప్రమాదంలో మృతి చెందిన ఎదులాపురం శ్రీనివాస్, స్టెల్లా మేరీ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా డిమాండ్ చేశారు. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వా ఆస్పత్రికి తరలించిన మృతదేహాన్ని గురువారం ఆయన సందర్శించారు. చపాతీ, కర్రీపాయింట్ నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న శ్రీనివాస్, వర్కర్ స్టెల్లా మేరీ మృతి చెందడం బాధాకరమన్నారు. మృతి చెందిన చిరు వ్యాపారి, వర్కర్లు ప్రభుత్వం ద్వారా రూ.25 లక్షల పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. అండర్‌బ్రిడ్జి వద్ద తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ప్రమాదాలు చోటు చేసుకోకుండా నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు. పాల్వంచ నుంచి ఖమ్మం రోడ్డును కలిపే బైపాస్ రోడ్డు నిర్మాణం నిలిచిపోవడం వల్లే భారీ వాహనాలు తిరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని, వెంటనే బైపాస్‌రోడ్డు నిర్మాణం పూర్తి చేసి ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో వై.శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, నాగయ్య, బాజాజు రవి తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచ డివిజన్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం సంఘం నూతన కమిటీ ఎన్నిక

*పాల్వంచ, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*



పాల్వంచ డివిజన్ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం డివిజన్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. స్థానిక సిద్దార్థ హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో డివిజన్ అధ్యక్షుడిగా ఎండీ ముర్తుజా ఆలీఖాన్ (ల్ కౌసర్ స్కూల్), ప్రధాన కార్యదర్శిగా బి.రాజు (మాస్టర్ మైండ్స్ కిడ్స్ స్కూల్ పాండురంగాపురం), కోశాదికారిగా కే.వెంకటేశ్వరరావు (సుమ విద్యానికేతన్ నవభారత్), జి.శ్రీనివాసరెడ్డి (స్టార్ చిల్డ్రన్స్ స్కూల్), ఉపాధ్యక్షులుగా దీప్తి (గౌతమీ స్కూల్), విజయ్‌కుమార్ (శ్రీలక్ష్మి చిల్డ్రన్స్ స్కూల్ నాగారం కాలనీ), సంయుక్త కార్యదర్శిగా క్రిసోలైట్ (అగపే స్కూల్ కాంట్రాక్టర్స్ కాలనీ), కార్యవర్గ సభ్యులుగా వి.శ్రీనివాసరావు (స్వాతి స్కూల్)లు ఎన్నికయ్యారు.

## రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ నిరంకుశ ప్రభుత్వానికి పతనం తప్పదు

**- కేవీ రంగాకిరణ్**

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి పతనం తప్పదని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ రంగా కిరణ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అద్యక్షుడు కేంద్ర మాజీ మంత్రివర్యులు కిషన్‌రెడ్డి నిరుద్యోగుల కోసం హైదరాబాద్ ఇందిపార్కు వదనద చేపట్టిన 24 గంటల ఉపవాస దీక్షను భగ్నం చేయడానికి నిరసిస్తూ ఈ రోజు పార్టీ పిలుపు మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లో అమరవీరుల స్థూపం వద్ద జిల్లా భారతీయ జనతఆ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ రంగాకిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాసకుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వం గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా నిరుద్యోగులకు తీరని అన్యాయం చేసునతందని నోటిఫికేషన్ వేయకుండా నిరుద్యోగ భృతి ఇవ్వకుండా ఇచ్చిన నోటిఫికేషన్లను కోర్టుల చుట్టూ తిరిగే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ అగర్వాల్, వల్లపు సాయిరాం, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఆలిండియా ప్రతినిధుల అత్యవసర సమావేశం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*



బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని కార్మిక సంఘాల బీఎంఎస్, ఏఐటీయూసీ, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ ఆలిండియా ప్రతినిధుల అత్యవసర సమావేశం గురువారం రాంచీలోని సీసీఎల్ దర్భంగా హౌస్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ బొగ్గు పరిశ్రమ ఇంచారజ్జి కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఏబీకేఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ మజ్రుల్ హక్ అన్సారీలు పాల్గొన్నారు. 11వ వేతన ఒప్పందానికి వ్యతిరేకంగా కోలిండియా ఆఫీసర్ల అసోసియేషన్ సభ్యులు తీసుకున్న చర్యల వల్ల బొగ్గు పరిశ్రమలో తలెత్తిన పరిస్థితులపై సమావేశంలో చర్చించారు. ఇక బొగ్గు రంగ పరిశ్రమల్లో సీఐఎల్, ఎస్‌సీసీఎల్‌లో 2023 అక్టోబర్ 5,6,7 తేదీల్లో బొగ్గు పరిమ్రశల్లో మూడు రోజుల సమ్మె చేయాలని సమావేశంలో నిర్ణయించినట్లు ఏబీకేఎంఎస్ ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ మెంబర్ మాధవ్‌నాయక్, పవన్‌కుమార్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

## విజయభేరి సభకు తరలిరండి

*చుంచుపల్లి, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*



విజయభేరి సభకు తరలి రావాలని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, తూము చౌదరి, ఆళ్ల మురళిలు పాల్గొన్నారు. మండలంలోని చుంచుపల్లి తండాలో గడపగడకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఆదివారం హైదరాబాద్ తుక్కగూడలో చేపట్టనున్న విజయభేరి సేభని కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కున్సోత్ కిషన్, భూక్యా చిన్న, హేమ్లా, కిషన్, శ్రీను, సాములు, పూల్‌సింగ్, మోహన్, వారణాసి వెంకటేశ్వర్లు, గుగులోత్ లక్ష్మణ్, హరి, ధరావత్ మోహన్‌రావు, బాలాజీ, వనమాల కృష్ణ, యల్లావుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పూసుగూడెం పంచాయతీకి రాష్ట్రస్థాయి అవార్డు

**-మంత్రి ఎర్రబెల్లి చేతులమీదుగా అవార్డు**

**అందుకున్న సర్పంచ్, కార్యదర్శులు**

*ములకలపల్లి, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పూసుగూడెం గ్రామపంచాయతీ స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్‌లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్-2023కు గాను రాష్ట్రస్థాయిలో అవార్డు దక్కింది. గురువారం ఈ అవార్డును హైదరాబాద్‌లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రిన్సిపాల్ సెక్రటరీల చేతులమీదుగా సర్పంచ్ విజయ, కార్యదర్శి శ్రీనివాసరావులు అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్, కార్యదర్శులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో, అడిషనల్ కలెక్టర్ రాంబాబు, జడ్పీ సీఈవో విద్యాలత, డీపీవో మధుసూదన్‌రాజు, ఎంపీడీవో శ్రీను, ఎంపీవో లక్ష్మయ్య, ఎస్‌బీఎం జిల్లా కోఆర్డినేటర్ రేవతి పాల్గొన్నారు.

# కొత్త సూరారంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు కార్యక్రమం

**- పాల్గొన్న టీపీసీసీ**

**జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ**

*పాల్వంచ రూరల్, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*



పాల్వంచ మండలం కొతనత సూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గడపగడపకు కార్యక్రమాన్ని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ నిర్వహించారు. అనంతరం చాప రాములు ఆధ్వర్యంలో 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రతీ ఇంటి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం వచ్చిన వెంటనే ప్రజలకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం చేస్తుంది వివరించుకుంటూ కరపత్రాలు పంచుకుంటూ వెళ్లారు. యే గడపకు వెళ్లినా ప్రజలు వారి బాధలు చెప్పుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మా జీవితాలు మారుతాయని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ కేవలం మాటలకు మాత్రమే పరిమిత్తం తప్ప చేతలులేవు, ప్రజల గోడు పటినంచుకోని ప్రభుత్వం వద్దు కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని చెప్పున్నారని ఎడవల్లి కృష్ణ తెలిపారు. కొండం వెంకన్న గౌడ్, చారీ, వీరయ్య చౌదరి, బత్తుల వెంకటేశ్వరరావు, ప్రేం, తాటి బుజ్జి, కణితి రాములు, కారం వెంకటేశ్వర్లు, బిచ్చా నాయక్, సర్ప రవిలు పాల్గొన్నారు.




## శ్రీచైతన్య పాఠశాలలో హిందీ దివస్

*పాల్వంచ, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*



పాల్వంచ కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య స్కూల్‌లో హిందీ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హిందీ కవుల వేషధారణలు అలరించాయి. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ పాల్గొని హిందీ దివస్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగేశ్వరరావు, సీ బ్యాచ్ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, ప్రీ ప్రైమరీ ఇంచార్జి శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతుసంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సొసైటీ కార్యాలయం ముట్టడి

*జూలూరుపాడు, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*




జూలూరుపాడు సహకార సంఘ కార్యాలయం ముట్టడిని తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ మాట్లాడుతూ... జూలూరుపాడు సహకార సంఘంలో పాలకవర్గ సంక్షోభంలో రైతులకు చెందాల్సిన రైతు రుణాలు అనకుండా కేంద్ర సహకార బ్యాంకు పంపించిన డబ్బులు తీర్మానం చేసి రైతులకు ఇవ్వాల్సిన సందర్భంలో పాలకవర్గం ఆదిపత్య పోరులో తీర్మానం చేసి రైతులకు ఇవ్వాల్సిన సందర్భంలో పాలకవర్గం ఆదిపత్య పోరులో తీర్మానం చేయకుండా రుణాలు రీ షెడ్యూల్ చేయకుండా తాత్సారం చేస్తున్నరు కానీ ఇప్పటికే 2018 నాడు సీఎం కేసీఆర్ రుణాల మాఫీ చేస్తానని హామీ ఇచ్చి రుణమాఫీ చేయకుండా 2023లో పాత రుణాలనే మాఫీ చేసీ ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందని అన్నారు. వడ్డీ అధనంగా రైతులపై 14 శాతం వడ్డీ పడే అవకాశం ఉందని, తక్షణమే పాలకవర్గం కేంద్ర సహకారం సంఘం పంపించిన రూ.50 లక్షల రూపాయలను వెంటనే ఇవ్వాలన్నారు. గోవిందు, రాధాకృష్ణ, యాసా నరేష్, బానోత్ ఈశ్వర్, పెరుమళ్ల వెంకటేశ్వర్లు, ఓడల వెంకటేశ్వర్లు, పద్దం సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ప్రతిమల తయారీ పోటీలు

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*

మండలంలోని శ్రీరామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతి ప్రతిమ తయారీ పోటీలను పర్యావరణ పరిరక్షణ క్లబ్, రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని వినాయక ప్రతిమలను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హవీలా, అధ్యాపకులు మాధవి, బి.శ్రీదేవి, రమేష్, శ్రీలత, అనీత, మధు, అంజినిదేవి, సుష్మిత, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## త్రివేణిలో జాతీయ భాషా దినోత్సవ వేడుకలు

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*



భారత దేశానికి హిందీ భాషగా గుర్తింపు పొందిన ఈ రోజును త్రివేణి స్కూల్‌లో జరుపుకున్నారు. దీనికి కారణమైన మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌సింగ్ హిందీ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, క్యాంపస్ ఇంచార్జి శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల అనుమతులు తప్పనిసరి

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*

వినాయక చవితి ఉత్సవాలకు మంటపాల ఏర్పాటు చేసుకునే నిర్వాహకులు ఈనెల 18వ తేదీ లోపు విద్యుత్ అధికారుల అనుమతులు తీసుకోవాలని ఎస్ఈ కే.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క కిలోవాట్‌కు రూ.1560 చొప్పున, ఒక్క కిలోవాట్ నుంచి 1.5 కిలోవాట్ వరకు రూ.2300 చొప్పున, 1.5 కిలో వాట్ నుంచి 2.0 కిలోవాట్ వరకు రూ.3020 వరకు, 2.0 కిలోవాట్ నుంచి పైన ప్రతీ కిలోవాట్‌కు లేదా అందులోని భాగం రూ.3020 + రూ.1560 ప్రతీ అదనపు కిలోవాట్‌కు చెల్లించాల్సి ఉంటుందని చెప్పారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే సెక్షన్ 135 ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా కిష్టారం ఓసీపీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఓసీ పీవో నరసింహారావును, మేనేజర్ రామకృష్ణను కోరారు. రెస్ట్ షెల్టర్, రిపేరింగ్ షెడ్డు, సర్వే స్టాఫ్‌కి రూం, ఈపీ ఫిట్టర్లకు జనరల్ మజ్దూర్లకు ప్లేడేలు పెంచాలని, తదితర సమస్యలపై వెంటనే పరిష్కరించాలని కోరారు. పీవో సానుకూలంగా స్పందించారు. బొంతు రమేష్‌బాబు, సంద్రి శ్రీనివాస్, గద్దె మురళీకృష్ణ, అశ్వక్, రాజేశ్వరరావు, జితేందర్‌రెడ్డి, బుర్రి భాస్కర్, బాలాజీ, అఫ్రోజ్, యాక్స్, శ్రీనివాసన్, భద్రు, సుధాకర్‌లు ఉన్నారు.

## జేవీఆర్‌వోసీని సందర్శించిన రజాక్

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి జేవీఆర్‌వోసీ సీహెచ్‌పీని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ సందర్శించారు. కార్మికుల సమస్యలపై డీజీఎం సోమశేఖరరావు కార్మికుల సేమస్యలపై చర్చించారు. కార్మికుల సమస్యల విషయమై మాట్లాడారు. కార్మికులకు రావాల్సిన ఇన్సెంటీవ్, డస్ట్ అలవెన్స్, కన్వీన్సీ వెహికిల్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీ రావు, నాగేందర్, బి.నగేష్, నాగయ్య, సతీష్‌బాబు, రవి, వినయ్‌లు ఉన్నారు.

## బైపాస్ రోడ్డు మంజూరు చేయాలి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:*

కొత్తగూడెంలో బైపాస్ రోడ్డు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బుధవారం రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మధురబస్తీకి నివాసి రాణి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొత్తగూడెంలో జనాభా రోజురోజుకు పెరుగుతున్న బైపాస్ రోడునడ మంజూరు చేయకపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం సరిగ్గా లేకపోవడంతో బ్రిడ్జి వద్ద నీరు ఇసుక ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, శనిగరపు నిరంజన్‌కుమార్, అసెంబ్లీ చేరికల కమిటీ చైర్మన్ గుడివాడ రాజేందర్, అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎందుకు ఓపెన్ చేయలేదు..?

**- సీడీపీవోపై కలెక్టర్ ఆగ్రహం**



**కొత్తగూడెం, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని మండలాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తుంటే మీ దగ్గర ఎందుకు నడవటం లేదని, ఓపెన్ చేయండని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల మహిళా శిశు సంక్షేమాధికారులను ఆదేశించారు. గురువారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని పాత కొత్తగూడెంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రానికి తాళం వేసి ఉండటంపై సీడీపీవో వచ్చేంత వరకు వేచి ఉన్నారు. మండలాల్లో కేంద్రాలు పని చేస్తుంటే మీ దగ్గరే ఎందుకు పనిచేయడం లేదని సీడీపీవో లెనీనా ప్రశ్నించారు. కేంద్రాలు ఓపెన్ చేయకుండా జోక్స్ చేస్తున్నారా, ఎవరు ఓపెన్ చేయడం లేదు తీయండి ఇప్పుడే ఓపెన్ చేయండని ఆదేశించారు. చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు ఇబ్బంది రాకుండా అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించాలని ప్రభుత్వ ఆదేశాలు పాటించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కొత్తగూడెం ప్రాజెక్టు పరిధిలో 214 కేంద్రాలుండగా 36 మాత్రమే నడుస్తున్నాయని, మిగిలినవి ఎందుకు నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాళం ఎందుకు తీయలేదని ప్రశ్నించగా తాళాలు లేవని సీడీపీవో చెప్పిన సమాధానంపై కలెక్టర్



ప్రియాంక ఆల తాళాలు తీయకపోతే మీరే చేస్తున్నారని, తాళాలు ఎందుకు తీయించలేదని అడిగితే ఏవేవో సమాధానాలు చెప్పున్నారు... పొంతన లేని సమాధానాలు ఎందుకు చెప్తున్నారని తాళాలు తీసుకోవాల్సిన బాధ్యత మీదే అని అన్నారు కేంద్రాలు ఓపెన్ చేయకపోవడం వల్ల గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు టైం ప్రకారం ఇవ్వాల్సిన పోషకాలు అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించి కేంద్రాలను ఓపెన్ చేయని సీడీపీవోలు, సూపర్‌వైజర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి ఇబ్బంది రాకుండా నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టంగా చెప్తుంటే ఎందుకు అలసత్వంగా ప్రదర్శిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు ద్వారా సేవలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వం స్పష్టంగా చెప్తుంటే ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నించారు. ఈ ఆకస్మిక తనిఖీలో మహిళా సంక్షేమాధికారి విజేత, తహసీల్దార్ పుల్లయ్య పాల్గొన్నారు.



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకువచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## భద్రాద్రి రామయ్య సేవలో ఖమ్మం డీసీహెచ్ఎస్ డా.రాజశేఖర్‌గౌడ్

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయాన్ని ఖమ్మం ప్రభుత్వ ప్రధానాసుపత్రి సూపరింటెండెంట్ డా.కే.రాజశేఖర్‌గౌడ్ దర్శించుకున్నారు. ఖమ్మం ఆసుపత్రి సూపరింటెండెంట్, డీసీహెచ్‌ఎస్‌గా పదోన్నతి లభించిన నేపథ్యంలో గురువారం ఆయన సతీమణి, ప్రభుత్వ వైద్యురాలు కే.సుజనతో కలిసి రామయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవస్థానం ఈవో కార్యాలయంలో ఎల్.రమాదేవిని కలిసి శాలువాతో సన్మానించి సీడ్ గణేశాను డా.రాజశేఖర్ దంపతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను స్పూర్తిగా తీసుకుని మొక్కలు నాటే కార్యక్రమానికి సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు రామాలయ ప్రాంతంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఏఈవో భవానీ రామకృష్ణరావు, ఇంజనీరింగ్ విభాగం ఈఈ వి.రవీంద్రనాథ్, పర్యవేక్షకులు లింగాల సాయిబాబా పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ





**- విద్యా సముపార్జన ద్వారానే దివ్యాంగులు అభివృద్ధి సాధించగలరు**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 14 - ప్రభాతవార్త:** విద్యా సముపార్జన ద్వారానే దివ్యాంగులు అభివృద్ధి సాధించగలరని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. గురువారం పాత కొత్తగూడెంలోని తెలంగాణ పాఠశాలలో విద్యాశాఖ, సమగ్ర శిక్షా, ఆలీంకో కంపెనీ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దివ్యాంగ విద్యార్థులు ఏ విషయంలోనూ తక్కువ కాదని, ఆత్మన్యూనత విడనాడి అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. జిల్లాలో దాదాపు 1700 మంది దివ్యాంగ విద్యార్థులు ఉన్నారని, వారిలో ఉపకరణాలు అందజేయడానికి నియమించిన కమిటీ పారదర్శకంగా 445 మందిని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ ఉపకరణాలు దివ్యాంగ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. 0-18 సంవత్సరాలున్న దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలు అందిస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... దాదాపు రూ.35 లక్షల విలువ గల ఉపకరణాలు అందించినట్లు చెప్పారు. వైకల్యం ఎదుగుదలకు అడ్డుకాదని, ఆత్మస్థైర్యంతో దివ్యాంగులు ముందుకు సాగాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డీఈవో వెంకటేశ్వర చారీ, జిల్లా మహిళా శిశు సంక్షేమాధికారి విజేత, ఆస్పత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రవిబాబు, డాక్టర్ వెంకన్న, డాక్టర్ హిమబిందు, డాక్టర్ కోటేశ్వరరావు, కౌన్సిలర్లు పరమేష్ యాదవ్, విజయ్, ప్రసాద్, అకడమిక్ కో ఆర్డినేటర్లు సైదులు, నాగరాజ శేఖర్‌లు పాల్గొన్నారు.

## బాద్రపదమాసంలో భద్రాద్రిరామయ్యకు విశిష్టపూజలు

**-వివరాలు వెల్లడించిన వైదిక సిబ్బంది**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి వారికి భాద్రపదమాసంలో నిర్వహించే పూజా కైంకర్యాలను దేవస్థాన వైదిక కమిటీ ఒక ప్రకటన ద్వారా వెల్లడించారు. ఈ నెల (సెప్టెంబర్) 18వ తేదీన చిత్త -కన్యాసంక్రమణం పురస్కరించుకుని ఉదయం సుదర్శనహోమం, రాత్రి చుట్టుసేవ నిర్వహించబడునని , పవళింపు సేవ జరగదని, అదేవిధంగా అనుబంధ దేవాలయమైన శివాలయంలో వినాయక చవితి వేడుకలు జరుగునని పేర్కొన్నారు. 22వ తేదీన శుక్రవారం సాయంత్రం సంధ్యాహారతి, రాత్రి చుట్టుసేవ నిర్వహించబడునని, 25వ తేదీన సర్వఏకాదశిని పురస్కరించుకుని రాత్రి తిరువీధిసేవ, చుట్టుసేవ నిర్వహించబడునని, పవళింపు సేవ జరగదని తెలియజేశారు. 26వ తేదీన ద్వాదశి, శ్రవణం, శ్రీ వెంకటేశ్వరస్వామి వారి తిరునక్షత్రం కలిసి రావడం పురస్కరించుకుని శ్రీస్వామి వారికి రాత్రి విశేష భోగ నివేదన, చుట్టుసేవ నిర్వహించబడునని వెల్లడించారు. 29వ తేదీన పూర్ణిమ, శుక్రవారం సందర్భంగా సాయంత్రం సంధ్యాహారతి, రాత్రి చుట్టుసేవ నిర్వహించబడునని, పవళింపు సేవ జరగదని తెలియజేశారు. అక్టోబర్ 6వ తేదీన శుక్రవారం సాయంత్రం సంధ్యాహారతి, రాత్రి చుట్టుసేవ నిర్వహించబడునని అదేవిధంగా అక్టోబర్ 07వ తేదీన పునర్వసు నక్షత్రంను పురస్కరించుకుని ఉదయం ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం, రాత్రి తిరువీధిసేవ, చుట్టుసేవ నిర్వహించనున్నారని తెలిపారు. 8వ తేదీన పుష్యమి సందర్భంగా ఉదయం 11.30 గంటలకు పట్టాభిషేకం జరుగునని, 10వ తేదీన సర్వఏకాదశిని పురస్కరించి మధ్యాహ్నం లక్షకుంకుమార్చన, విశేష భోగ నివేదన, రాత్రి తిరువీధిసేవ, చుట్టుసేవ జరుగునని, పవళింపు సేవ జరగదని వివరింపజేశారు. 11వ తేదీన ద్వాదశి సందర్భంగా రాత్రి చుట్టుసేవ, 13వ తేదీన శుక్రవారం సాయంత్రం సంధ్యాహారతి, రాత్రి చుట్టుసేవ, 14వ తేదీన అమావాస్య రాత్రి చుట్టుసేవ జరుగునని, పవళింపు సేవ జరగదని వెల్లడించారు.

## ఐటీఐలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**



**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14ః** మణుగూరు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కోసం దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో అన్ని ట్రేడ్లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకోసం ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20వ తేదీ ఉదయం 10గంటలలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని నేరుగా దరఖాస్తు ఫొంతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో ప్రభుత్వ ఐటీఐ కళాశాలకు వచ్చి సీటు పొందవచ్చునన్నారు. ఈ నెల 20 నుంచి 23వ తేదీ వరకు స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని స్థానిక విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రతి ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కల్పించాలి

**-నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్**

**-పలు డివిజన్‌లలో విస్తృతంగా పర్యటన**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ డివిజన్ అధ్యక్షులకు ఇన్చార్జిలకు సూచించారు. గురువారం నగరంలోని 4,6,7,8,9,10,11,12,13,24వ డివిజన్‌లలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువ అయిందని అన్నారు. ఎటువంటి ప్రలోభాలకు గురి కాకుండా సరైన నాయకున్ని ఎన్నుకునే విధంగా ఓటర్లకు అవగాహన కల్పించాలని కోరారు. అంతే కాకుండా హైదరాబాద్‌లో ఈనెల 17న తుక్కగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వమించనున్న విజయ భేరి సభకు భారీగా జన సమీకరణ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రకటించిన డిక్లరేషన్‌లను గతంలో కాంగ్రెస్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని తెలిపారు. ఓటు హక్కు నమోదుకు ఈ నెల 19 వరకూ మాత్రమే గడువు ఉండటంతో అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా కార్యాచరణ చేపట్టాలని కోరారు.




# మంత్రి హరీష్‌రావుకు బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఘన స్వాగతం



ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుకు బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం తరుపున సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య మర్యాదపూర్వకంగా కలిసి ఘన స్వాగతం పలికారు.



# రెజొనెన్స్ శ్రీనగర్‌లో "జాతీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలు"

ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్‌లో గురువారం జాతీయ హిందీ భాషా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసని కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ.... భారత స్వాతంత్రోద్యమంలో అఖిల భారతాన్ని చైతన్యం చేసి ఏకతాటిపై నడిపేందుకు హిందీ భాషా ఆనాడు దోహద పడిందన్నారు. స్వాతంత్ర్య భారత దేశంలో రాజ్యాంగ రచనను దేవనాగరి లిఫిలో రాయబడిన హిందీ భాషను అధికారిక భాషలలో ఒకటిగా తీర్మానించారని, దీనికోసం బియోహార్ రాజేంద్రసింహ్ లాంటి వారు అలుపెరగని పోరాట ఫలితంగా వారి జన్మధినమైన సెప్టెంబర్ 14ను 1949 నుంచి హిందీని జాతీయ అధికార భాషగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ ఎం ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్ట్ అప్రజాస్వామికం

**-ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు అరెస్ట్ రాజకీయ కక్షతోనే, విజనరీ లీడర్‌గా ఉమ్మడి రాష్ట్రంలో ఏపీలో అభివృద్ధి బాట వేసిన బాబు అరెస్ట్‌ను ఖండిస్తున్నామని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ఐటీతో ప్రపంచ గుర్తింపు తెచ్చి లక్షల మంది యువతకు అవకాశాలు కల్పించారని, ప్రపంచ దేశాలైన అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, ఇతర దేశాలలో ఐటీ రంగంలో మన తెలుగు వారు ఉద్యోగస్తులుగా స్థిరపడి ఉన్నారంటే ఆది చంద్రబాబు నాయుడు గానతే అని, స్కిల్ డెవలప్మెంట్ కేస్‌లో ఆధారాలు లేకుండా చంద్రబాబు అక్రమ అరెస్ట్ ఆంధ్ర ఆరజకీయాల్లో బ్లాకన డే అని, మహిళలు వంటింటికి పరిమితం కాకుండా స్వయం శక్తితో ఎదిగేలా బాటలు వేసిన మహర్షి చంద్రబాబు న్యాయం గెలుస్తుందని అన్నారు.

# అక్రమ అరెస్టులు సిగ్గుచేటు

**-సిపిఐ(ఎంఎల్) ప్రజాపంధా**



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రారంభానికి రాష్ట్ర వైద్యర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ విచ్చేయచున్న సందర్భంగా పిడిఎస్‌యూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆజాద్, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంధా పాఈర్ట జిల్లా కార్యవర్గ సభ్యులు ఆవుల అశోక్, పిడిఎస్‌యు ఖమ్మం జిల్లా కార్యదర్శి వెంకటేష్, పివైఎల్ నాయకులు ఎన్ వి రాకేష్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్‌యు జిల్లా ప్రవీణ్, మస్తాన్, పిడిఎస్‌యు పాలేరు నాయకులు శ్రీకాంత్, గురుమూర్తి, కేజీబీవీ ఐఎఫ్‌టియు నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంధా జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి అంటూనే విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం సమంజసమా? అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

# మంత్రి కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన డా.తెల్లం

భద్రాచలం, ప్రభాతవార్త :



హైద్రాబాద్‌లోని ప్రగతిభవన్‌లో తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖ, పురపాలక శాఖ మంత్రి కే.తారక రామారావును గురువారం భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసారు. ఇటీవల కొన్ని రోజుల క్రితం విదేశీ పర్యటన పూర్తి చేసుకుని హైద్రాబాద్ వచ్చిన సందర్భంగా మంత్రి కేటీఆర్‌ను కలిసారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టిక్కెట్ ఇవ్వడంతో నియోజకవర్గ ప్రజల తరుపున మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# సర్వజ్ఞ పాఠశాలలో హిందీ దివాస్




ఖమ్మం విద్యావిభాగం, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త :

స్థానిక వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో హిందీ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్వీ నాగేంద్రకుమార్, నీలిమలు మాట్లాడుతూ.... దేశ అధికార భాషగా హిందీని స్వీకరించినందుకు గుర్తుగా ప్రతి సంవత్సరం హిందీ దివాస్ లేదా జాతీయ హిందీ దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. దేవనాగరి లిపిలో ఉన్న హిందీ భాసను సెప్టెంబర్ 14న భారతదేశ అధికార భాషగా స్వీకరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయుల, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులు పరిధి దాటి వైద్యం చెయ్యవద్దు : డీఎంఅండ్‌హెచ్‌ఓ శిరీష

**-వార్త కథనానికి స్పందన**



చర్ల ప్రభాతవార్త:

గ్రామీణ వైద్యులు తమ పరిధి దాటి వైద్య చికిత్సలు చెయ్యవద్దని డిఎం అండ్ హెచ్ఓ శిరిషా అన్నారు. శుక్రవారం ప్రభాతవార్తలో ప్రచురితమైన "వైద్యం దయనీయం రోగులపాలిట యమకింకరులు ఆర్ ఎంపీలు" అనే శీర్షికన వెలువడిన కథనానికి ఆమె స్పందించారు. గ్రామీణ ప్రాంతాలలో వైద్య చికిత్సలు నిర్వహిస్తున్న గ్రామీణ వైద్యులు తమ పరిధి దాటి వైద్యం చెయ్యరాదని హైడోస్ మెడిసిన్స్ ఉపయోగించ వద్దని అన్నారు. గ్రామీణ వైద్యులు ప్రాథమిక చికిత్సలు మాత్రమే చెయ్యాలని, ఏదైన ఎమర్జెన్సీ కేసులు కాని డెంగీ వంటి వ్యాధులకు చికిత్సలు నిర్వహించవద్దని అటువంటి కేసులు వస్తే ప్రభుత్వ వైద్యశాలకు పంపించాలని అన్నారు. తమ పరిధి దాటి చికిత్సలు నిర్వహించినట్లు తమ దృష్టికి వస్తే అటువంటి వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ సిబ్బంది విధిగా గ్రామీణ వైద్యశాలలో తణిఖీలు నిర్వహిస్తారని అన్నారు.

# తాలిపేరుకు వరద తాకిడి

**-25 గేట్లు ఎత్తివేత**

**-84 వేల క్యూసెక్కుల వరద నీరు దిగువకు విడుదల**

చర్ల ప్రభాతవార్త:



తాలిపేరు మధ్య తరహ ప్రాజెక్ట్‌కు ఎగువ ఉన్న చత్తీస్‌ఘడ్ అటవీ ప్రాంతంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు తాలిపేరుకు వరద తాకిడి పెరిగింది. దీంతో ప్రాజెక్టుకు చెందిన 26 గేట్లకు గాను 25 గేట్లను అడుగు మేర ఎత్తి 84555 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న గోదావరికి విడుదల చేస్తున్నారు. ఎగువ ప్రాం తం నుండి 78వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుందని వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నామని తాలిపేరు డిఈ తిరుపతి, ఏఈ ఉపేందర్‌లు తెలిపారు. వరద తాకిడి మరింత పెరిగితే గేట్లను మరింత ఎత్తి నీటిని విడుదల చేస్తామని అన్నారు. తాలిపేరు ఉధృతంగా ప్రవహిస్తున్న ధృష్ట్యా మత్సకారులు చేపల వేటకు వెళ్లవద్దని అన్నారు.




# కార్మిక వ్యతిరేక విధానాలతో సింగరేణి సంస్థకు నష్టం

**- ఐఎన్‌టీయూసీ రాష్ట్ర**

**జనరల్ సెక్రెటరీ సి.త్యాగరాజన్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల మూలంగా సింగరేణి సంస్థ నష్టపోతుందని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సి.త్యాగరాజన్ అన్నారు. ఆయన గురువారం మణుగూరు ఏరియా కేసీహెచ్‌పీ వద్ద జరిగిన ఫిట్‌మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణి అధికారులను పనిచేయనివ్వకుండా ప్రతివిషయంలో రాజకీయ, టీబీజీకేఎస్ నాయకుల జోక్యం ఎక్కువైందన్నారు. రానున్న ఎన్నికల్లో సింగరేణిలో ఐఎన్‌టీయూసీని, అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. ఏరియా వైస్‌ప్రెసిడెంట్ వెలగపల్లి జాన్, బి.రాజలింగు, సత్యనారాయణ, పెదనాగయ్య, కరుణాకర్, శ్యామ్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.



## పీహెచ్‌సీ హెల్త్‌క్యాంపు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో గురువారం కమలాపురం గ్రామంలో, మణుగూరు ఎంజేపీటీబీసీడబ్ల్యూఆర్ బోయ్స్ హాస్టల్ నందు హెల్త్‌క్యాంపులు నిర్వహించారు. తొలుత గ్రామంలో, హాస్టల్ నందు జ్వరపీడితులకు రక్తపరీక్షలు చేసి మందులు అందజేశారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై డాక్టర్ శివకుమార్ అవగాహన కల్పించారు. డాక్టరన అనూష, రాంప్రసాద్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

**- మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు అన్నారు. ఆయన గురువారం మణుగూరు(కోటకట్ట), ఆదర్శనగర్ గ్రామాల్లో జరిగిన బీఆర్ఎస్‌పార్టీ బూత్ కమిటీల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు నియోజకవర్గ అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చారని, అన్నికాలాలుగా అభివృద్ధిచేస్తున్నారని అన్నారు. తొలుత గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముత్యం బాబు, పట్టణ అధ్యక్షులు అప్పారావు, మహిళా అధ్యక్షురాలు తుంగల చంద్రకళ, గుర్రం సృజన్, పాడుతూరి విక్రమ్, రంజిత్, బుల్లేశ్వరరావు, అప్పయ్య, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులు పోరాటానికి సిద్ధం కావాలి

**- సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్**

**యూనియన్ రాష్ట్ర నాయకులు గౌస్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరోపోరాటానికి సిద్ధం కావాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎండీ.గౌస్ అన్నారు. ఆయన గురువారం మణుగూరుఏరియా పీటైపు కాలనీ కార్మికులతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో 18రోజుల పాటు కాంట్రాక్టు కార్మికులు నిర్వహించిన సమ్మె ఫలితంగా యాజమాన్యంతో జరిగిన ఒప్పందం అమలు జరగడంలేదని, మరోసారి సమ్మె చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఈ సమావేశంలో కాంట్రాక్టు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మెకు బీఎస్పీ మద్దతు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. గురువారం మణుగూరు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి నల్లగట్ల రఘు, అసెంబ్లీ ఇన్‌చార్జి ఆలెం కోటిలు సందర్శించి మద్దతు తెలిపి, సమస్య పరిష్కారమయ్యే వరకు అండగా ఉంటామన్నారు. బీఎస్పీ నాయకులు పాక వెంకటేశ్వర్లు, ఈసంపల్లి శివ, పీక మల్లేష్, శ్యామల, మల్లేశ్వరి, విజయకుమారి, హేమలత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్‌లెంట్‌లో హిందీ దివాస్

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:*



మణుగూరు పట్టణంలోని ఎక్స్‌లెంట్ హైస్కూలు నందు గురువారం హిందీ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత హిందీ ఉపాధ్యాయులు ఎంఏ.సమద్, స్వర్ణలత, రజితలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ ఎండీ.ఖాదర్, చైర్మన్ యూసఫ్ షరీఫ్, డైరెక్టర్ ఎండీ.యాకూబ్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ దివాస్ వేడుకలు

*ప్రభాతవార్త పినపాక సెప్టెంబర్ 14*



మండల పరిధిలోని ఇ.బయ్యారం క్రాస్‌రోడ్డులో గల ఎక్స్‌లెంట్ బాషా హైస్కూల్‌లో బుధవారం హిందీ దివాస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ దేవనాగరి లిపి నుంచి తీసుకుని భారత అధికార భాషగా హిందీని గుర్తించినట్టు తెలిపారు. గుర్తించడంలో కృషి చేసిన బియోహార్ రాజేంద్ర సింహా పుట్టిన రోజు సెప్టెంబర్ 14న కావడం విశేషమన్నారు. ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌లెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, డైరెక్టర్లు ఎండి.ఖాదర్, ఎండి యాకూబ్ షరీఫ్, ముకునక వెంకట నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజేపీ బస్సుయాత్రను విజయవంతం చేయండి

**- కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించండి**

**- బిజేపీ రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



భద్రాచలం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బస్సు యాత్రను విజయవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బిజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దుమ్ముగూడెం మండల బిజేపీ కార్యకర్తల సమావేశం దుమ్ముగూడెం గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా కుంజా సత్యవతి పాల్గొని మాట్లాడుతూ .. రాష్ట్రంలో బిజేపీ చేపట్టిన బస్సు యాత్ర ముందుగా భద్రాచలం నియోజకవర్గంలో మొదలవుతుందని, ఈ యాత్రను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజేపీ ప్రభుత్వం పేద ప్రజల కోసం రైతులకు, మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, ఆ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో.కన్వీనర్ బిట్రకుంట క్రాంతికుమార్, మండల ప్రధాన కార్యదర్శి సండ్రపు త్రినాథరెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షుడు తెల్లం చలపతి, గిరిజన మోర్చా అధ్యక్షుడు కొర్సా రమేష్, ఉపాధ్యక్షుడు అపకా శ్రీనివాస్, కారం చిన్నయ్య, కొర్సా రాఘవయ్య, కామయ్య, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

## మూడవ రోజుకు చేరిన టీఎన్‌టీయూసీ రిలే నిరాహార దీక్షలు

*సారపాక, ప్రభాతవార్త :*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ బూర్గంపహాడ్ మండల తెలుగుదేశం, ఐటీసీ టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సారపాక సెంటర్ నందు తలపెట్టిన రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నారు. చావ మహేశ్వరరావు, సింగమనేని శ్రీనివాసరావు, నూపిరాల పెద్దిరాజు, గోల్కొండ సాగర్‌నాయుడు, పవన్, అంజి చౌదరి కూర్చున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, టీఎన్‌టీయూసీ నాయకులు పాల్గొన్నారు.



# ఉన్నత విద్యకు పెద్దపీట -కేసిఆర్ దార్శనికతకు నిదర్శనం

## నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త

జిల్లాకో మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తూ ముఖ్యమంత్రి కేసిఆర్ ఉన్నత విద్యకు పీట వేస్తున్నారని, ఇది ఆయన దార్శనికతకు నిదర్శనమని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మద్దులపల్లి గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి



తన్నీరు హరీష్‌రావు, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌తో కలిసి పాలేరు ఎంఎల్ఎ కందాళ ఉపేందర్‌రెడ్డి నర్సింగ్ కళాశాలకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఉపేందర్ రెడ్డి పట్టుబట్టి పాలేరుకు నర్సింగ్ కళాశాలను సాధించారని అన్నారు. నర్సింగ్ కళాశాల కోసం అనేక సార్లు ఫోను చేశారని అన్నారు. కాలేజీ జీఓ నుంచి టెండర్ల పిలిచే దాకా పట్టువదలని విక్రమార్కునిలా పని చేశారన్నారు. ఈ కాలేజీకి రూ.25 కోట్లతో హాస్టల్‌తో పాటు భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐదు ఎకరాల స్థలంలో 25 కోట్లతో సంవత్సరంలో భవన నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. గతంలో హైదరాబాద్‌లోనైనా, ఖమ్మంలోనైనా స్టాఫ్ నర్సులంటే కేరళ నర్సులు కనపడే వారని,వారి భాష మనకు అర్ధం కాక మన భాష వారికి అర్ధం కాక ఇబ్బందులు పడే వారిమని, దీనికి కారణం గతంలో పాలించిన కాంగ్రెస్, తెలుగు దేశం పాలకులు ఈ విషయం గుర్తించలేకపోయారని అన్నారు. మన రాష్ట్రంలో మెడికల్ కాలేజీ విషయంలోనైనా, పారామెడికల్ కాలేజీ విషయంలోనైనా గత పాలకుల నిర్లక్ష్యం వల్లనే తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మన పిల్లలు చదువుకోవడానికి అవకాశం లేకపోవడం వల్లనే కేరళనుంచి నర్సులను తెచ్చుకున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ జిల్లాలో మెడికల్ కాలేజీతో పాటు పారామెడికల్, నర్సింగ్ కాలేజీ ఏర్పాటుకు సంకల్పించారన్నారు. కొత్తగూడెంలో మెడికల్ కాలేజీ క్లాసులు ప్రారంభం అవుతున్నాయన్నారు. ఖమ్మంలో ఈ విద్యా సంవత్సరం నుంచి నర్సింగ్ క్లాసులు ప్రారంభం అవుతాయన్నారు. కేసిఆర్‌కు ఈ జిల్లాపై ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. మంత్రి పువ్వాడ ఖమ్మం జిల్లాకు పారామెడికల్ కాలేజీ కావాలని అడగ్గా వారి కోరిక మేరకు బిఎస్‌సి పారా మెడికల్ కాలేజీ మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏ సర్వే చూసినా, ఏ జిల్లా చూసినా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని ముక్తకంఠంతో సర్వేలు చెపుతున్నాయన్నారు. అన్నీ సర్వేల్లో 90 శాతం సీట్లు బిఆర్‌ఎస్‌కే వస్తాయని చెపుతున్నాయన్నారు. ఖమ్మం జిల్లాలో బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ అయితేనే ముఖ్యమంత్రి వద్ద నుంచి పెద్దఎత్తున నిధులు తెచ్చుకోవచ్చాన్నారు. నియోజకవర్గాలు అబివృద్ధి చేసుకోవచ్చాన్నారు.

"ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం ద్వారా పాలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయవచ్చాన్నారు. కృష్ణానదిలో నీళ్లు లేకపోవడం వల్ల నాగార్జున సాగర్‌లో,



పాలేరులో నీళ్లు లేకపోవడం వల్లనే నాట్లు వేసే పరిస్థితి లేదన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే కృష్ణానదితో సంబంధం లేకుండా రెండు పంటలు పండుతాయన్నారు. గోదావరి నీళ్లు వేల టిఎంసిలు సముద్రంలో కలిసి పోతున్నాయని, సీతారామ ప్రాజెక్టు పూర్తి అయితే కాలంతో పని లేకుండా ఆ నీరు పాలేరులో కలిపి రెండు పంటలు పండించుకోవచ్చాన్నారు. ముఖ్యంత్రికి



ఖమ్మం అంటే ఎంతో ప్రేమ ఉండడం వల్లే భక్తరామ దాసు ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతంలో నీరు పారించారన్నారు. పాలేరులో కందాళ ఉపేందర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. కేసిఆర్‌కు అంత్యంత సన్నిహితుడిగా, చాలా ఇష్టమైన వ్యక్తి కావడం వల్లనే పాలేరును అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. జెఎన్‌టియు, నర్సింగ్, ఫిషరీస్ పాలిటెక్నిక్ అన్ని ఈ నియోజకవర్గానికే వచ్చాయన్నారు. 125 కోట్ల రూపాయలు ఎస్‌బికె నిధుల ద్వారా పాలేరు నియోజకవర్గానికి కేసిఆర్ ఇచ్చారని అన్నారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు వారి స్వలాభం చూసుకున్నారే తప్ప ఎవరినీ పట్టించుకోలేదన్నారు. ఉపేందర్ రెడ్డి అభివృద్ధి కోసం పని చేయడమే కాక ఏ ఇంట్లో ఇబ్బంది ఉన్నా ఆయన సాయం చేస్తున్నారని అన్నారు. ఖమ్మం ఆసుపత్రికి మంత్రి పువ్వాడ ఎంఆర్ఐ స్కాన్ కావాలని అడగ్గా తప్పకుండా ఏర్పాటు చేస్తామని మంత్రి హరీష్‌రావు సభా పూర్వకంగా హామీ ఇచ్చారు. ఎంఆర్ఐ స్కాన్ ద్వారా పేదలకు ఎంతో ఉపయోగం చేకూరుతుందన్నారు. 76.8 శాతం కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో తెలంగాణ వచ్చాక జరుగుతున్నాయని, కాంగ్రెస్ హాయంలో మాత్రం 70 శాతం కాన్పులు ప్రయివేటు ఆసుపత్రుల్లో జరిగితే, 30 శాతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేవన్నారు. తాము కిట్లు అందిస్తుంటే కాంగ్రెస్, బిజెపి వారు తిట్లుతిట్టడానికి పోటీ పడుతున్నా రన్నారు. సీను రివర్సు కావడంతో తెలంగాణ ప్రజలు ఆలోచించి బిఆర్‌ఎస్‌కు ఓటు వేయాల న్నారు.

రవాణ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ వైద్య, నర్సింగ్ విద్యలో ఖమ్మం జిల్లా ఒక్క అడుగు ముందుకు వేసిందన్నారు. ఈరోజు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రారంభం చేసుకున్నామన్నారు. రేపటి నుంచి తరగతులు ప్రారంభం కాబోతున్నాయన్నారు. కేసిఆర్ 9 జిల్లాల్లో వర్చువల్‌గా విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తారని తెలిపారు. దీంతో పాటు వైద్య విద్యకు, వైద్యకళాశాలకు ఎంతో ముఖ్యమైనది, అనుసంధానమైనది నర్సింగ్ కళాశాల అన్నారు. డాక్టర్ల సంఖ్య కన్నా నర్సుల సంఖ్య ఇంకా చాలా తక్కువగా ఉందన్నారు. ఈ రోజుల్లో నర్సింగ్ ట్రైనింగ్ చేసిన వారు దొరకడం చాలా కష్టమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రయివేటు ఆసుపత్రుల్లో అనుభవం కలిగిన నర్సులు లేరన్నారు. హైదరాబాద్, ఖమ్మం కార్పొరేట్ ఆసుపత్రుల్లో కేరళ నర్సులే కనపడుతున్నారన్నారు. తెలంగాణ వచ్చాక పరిస్థితి



మెరుగు పడి గత ఐదు సంవత్సరాల నుంచి అనేక మంది విద్యార్థునులకు అవకాశాలు కల్పించడం ద్వారా నర్సుల కొరత తీరుతుందన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాతనే మేల్ విద్యార్థులకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. నర్సుల కొరత తీర్చడానికి ప్రతి జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాలకు అనుసంధానంగా నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాక అనేక ప్రయివేటు నర్సింగ్ కళాశాలకు అవకాశం కల్పించడం ద్వారా నర్సుల కొరత తీరుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఈ కళాశాలను ఇవ్వడం జరిగిందన్నారు. దీంతో పాటు బిఎస్‌సి పారా మెడికల్ కాలేజీ ఇవ్వడంతో అనేకమంది టెక్నిషియన్లకొరతతీరుతుం దన్నారు.

ఎంఎల్ఎ కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ డబ్బు ఎక్కువగా ఉందని చదువు ఆపవద్దని, అదే చదువు డబ్బు లేకపోతే ఆగిపోతుందన్నారు. నియోజకవర్గంలో రానున్నకాలంలో విద్యారంగంలో ఇంకా ఎన్నో ముందడుగులు వేయాలని ఆశిస్తున్నామన్నారు. మీ చదువుల కోసం తాను ఉన్నానని భరోసా ఇచ్చారు. తెలంగాణ వచ్చాక రాష్ట్ర భవిష్యత్ చదువుపైనే ఆధార పడి ఉన్నదనే సిద్ధాంతం గట్టిగా నమ్మిన కేసిఆర్ విద్యా రంగాన్ని ప్రత్యేక దృష్టితో నిజమైన దార్శనిక విజ్ఞతతో తెలంగాణలో శిధిలమైన విద్యా పునాదులను నిశితంగా పరిశీలించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలి, ఎటువంటి మౌలిక వసతులు కల్పించాలి, ఎన్ని కొత్త విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలనే అంశాలు పరిశీలించారన్నారు. అంగన్‌వాడీ నుంచి ప్రైమరీ స్కూల్ వరకు గురుకులాల నుంచి వేద పాఠశాల వరకు ఇంటర్ నుంచి ఉన్నత విద్యలైన మెడిసిన్, ఇంజనీరింగ్, నర్సింగ్ విద్య కోసం కొత్త విధానం ప్రవేశ పెట్టారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిలు నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, ఎంఎల్‌సిలు తాతా మధుసూదన్, పల్లా రాజేశ్వరరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి చైర్మన్ వెంకటేశ్వరరావు, కలెక్టర్ వి.పి.గౌతమ్, సిపి విష్ణు వార్నియర్; ఖమ్మం రూరల్ బిఆర్‌ఎస్ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, రూరల్ ఎంపిపి ఉమా వేణుగోపాల్, మద్దులపల్లి సర్పంచ్ కర్లపూడి సుభద్ర, ఎంపిటిసి గొడ్డుగొర్ల వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ నల్లపునేని రమణయ్య, సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి, బిఆర్‌ఎస్ వివిధ శ్రేణుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావును కలిసిన ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త14:

ఖమ్మంలోని మమత మెడికల్ కళాశాల సిల్వర్ జూబ్లిల్లి ఫంక్షన్‌కు హాజరైన రాష్ట్రఆర్థిక,వైద్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావును గురువారం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కలిసి పుష్పగూచ్చం అందజేశారు నియోజవర్గంలోని పార్టీ స్థితిగతలును సైతం అయన దృష్టికి తీసుకోని వెళ్ళిన్నుట్లు పార్టీ సన్నిహితులు తెలిపారు.






## 23న వృత్తి విద్య కోర్సులపై పరీక్షలు

ఇల్లందు,అర్బన్ సెప్టెంబర్ ప్రభాతవార్త14:



జేకే ఓసీ ప్రభావితి ప్రాంత వాసులకు,పట్టణ నిరుద్యోగ మహిళలకు వృత్తి విద్యా కోర్సులో ప్రావీణ్య పరీక్షను ఈ నెల 23న సేవా సమితి అధ్యర్యంలోనిర్వహించనున్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ తెలిపారు.ఈ మేరకు అయన విలేకర్లతో మాట్లాడుతూ,ఈ రాత పరీక్ష ఖాదీగ్రామోద్యో మహ విద్యాలయం సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో సింగరేణి జేకే హైస్కుల్ నందు ఉదయం 10 గంటలకు నిర్వహించన్నుట్లు తెలిపారు. బ్యూటీషన్, టైలరింగ్,మగ్గ కోర్సుల్లోశిక్షణ పొందినవవారు ఈ పరీక్షకు హజరువాకాలని విజ్ఞప్తి చేశారు.

## జేకే సివిల్ టెండర్లను పిలవాలి



ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త14

ఆగష్టతో ముగిపిపోయిన సింగరేణి కాలరీస్ జేకే ప్రాంతానికి చెందదిన సిలిల్ టెండర్లను తక్షణమే పిలవాలని ఇఫ్టూ అనుబంధ సింగంరేణి కాలరీస్ కాంట్రాక్ట్ కార్మిక సంఘంరాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్‌షావలి సింగరేణి అదికారులను కోరారు.ఈ సందర్భంగ గురువవారం కార్మికులతో కలిసి సింగరేణి అధికారులకు వితన పత్రం అందజేశారు.అనంతరంఅయన మాట్లాడుతూ,గడిచిన నాలుగు వారాలుగా పనులు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నరని జేకే క్వాటర్స్ ప్రాంతంలో సైతం చెత్తచెదరాం పేరుకపోయ్యూయన్నారు.ఎతక్షణమే టెండర్లను పివాలని కోరారు.ఈ కార్యక్రమంలో అయన వెంట వెంకటబాయ్, సునీత,పద్మ,సూజాత,స్వరూప తదితరులు ఉన్నారు.

## ఘనంగా దామోదరరెడ్డి జన్మదిన వేడకలు

ఇల్లందు,అర్బన్,సెప్టెంబర్, ప్రభాతవార్త14:



పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఐఎస్‌టటీయూసీ,కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్వర్యంలో గురువారం మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలనుఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.భవిష్యుత్తులో మరిన్ని పుట్టిన రోజు వేడకలు జరుపుకోవాలని అ భవగవంతున్ని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చీమల వెంకటేశ్వర్లు,జలీల్,బలాజీరావు,దోడ్డ డానియల్,భద్రం,ఈశ్వర్‌గౌడ్,ఇబ్రహీం,సర్పంచ్ ధనసరి ప్రవంతి,శ్రీనివస్,ఐజాక్,మహబుబ్,వెంకటనారయణ,లక్ష్మన్,ఫకృద్దీన్,మధ ు,వెంకన్న తదితరులు పాల్గొన్నరు.




# మినీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు

### 'వార్తా ' కధనానికి

## స్పందించిన విద్యుత్ అధికారులు

దమ్మపేటరూరల్, ప్రభాతవార్త : వినియోగదారుల సమస్యలపై మండలంలో విద్యుత్ శాఖాధికారులు వెంటనే స్పందిస్తున్నారడానికి నిదర్శనం, బుధవారం వార్తా దిన పత్రికలో వచ్చిన 'విద్యుత్ చార్జీల బాధుడు ' కధనంలో లో వోల్టేజి సమస్య, మిని ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాట్లు విషయమై స్థానిక విద్యుత్‌శాఖ సబ్ ఏఇ వెంకటేశ్వరరావు స్పందించారు. వెంటనే తన సిబ్బందితో ఎక్కడెక్కడ లో వోల్టేజి సమస్యలు తలెత్తుతున్నాయో, వాటి పరిష్కారమార్గాల ను అన్వేషించారు. అధికారుల ఆదేశాల మేరకు లైన్ ఇన్స్పెక్టర్ తాటి ప్రసాద్, పట్టణ లైన్‌మాన్ రామ్‌కుమార్ తమ సిబ్బందితో కలిసి సమస్యలను గుర్తించారు. పట్టణంలోని పలు బహుళ అంతస్థుల వద్ద, లోవోల్టేజి సమస్యలతో కూడిన కాలనీలలో, ప్రధాన కూడళ్ళవద్ద మొత్తం దాదాపుగా 10 మినీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త తో సబ్ఏఇ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లోవోల్టేజిల



సమస్యలు ఉన్నాయని గతంలో గ్రామస్థులు కొందరు తన దృష్టికి తీసుకువచ్చారని, అట్టి సమస్యలను నివృత్తి చేయడానికి సిబ్బంది కృషి చేస్తున్నారని అన్నారు. త్వరలోనే మిగతా కొన్ని ప్రదేశాలలో కూడా మిని ట్రాన్స్‌ఫార్మర్స్ అవసరం ఉన్నాయని, వాటిని కూడా సాధ్యమైనంత వరకు త్వరలోనే ఏర్పాట్లు చేయిస్తానన్నారు. ప్రస్తుతం మార్కెట్ యార్డు బజారులో 100 కె.వి. డిటిఆర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా సాయిబాబా టెంపుల్ వద్ద, అర్బన్ కాలనీ,మెయిన్‌రోడ్, అపార్ట్‌మెంట్స్ వద్ద కూడా 100 కెవి మినీ ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరొక 20రోజులలో మండలపల్లి,దమ్మపేట పట్టణం,నాలుగు ప్రధాన కూడళ్ళ వద్ద 100కెవి ట్రాన్స్‌ఫార్మర్స్ ఏర్పాటుకు సన్నాహాలు సిద్ధం చేశామన్నారు. విద్యుత్ బిల్లుల విషయానికి వస్తే అట్టి విషయం తన పరిధిలో లేదని, రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలలో అది కూడా ఒక భాగమే అన్నారు. ప్రతి నెలా విద్యుత్ బకాయిలు లేకుండా సరైన సమయంలో బిల్లు చెల్లించినట్లైతే కొంతమేరకు అధనపు ఛార్జీల నుండి కొంతమేరకు ఉపశమనం పొందవచ్చునన్నారు. వర్షాకాలం కావడం వలన విద్యుత్ సిబ్బందికి లైన్లు ట్రిప్ కాకుండా చూసుకునే అధనపు భారం పడుతుందని, విద్యుత్ లైన్ల క్రింద ఉన్న చెట్లను కూడా లైన్‌మాన్‌లే ఒక్కుతో నరుకుతున్నారని, అర్ధరాత్రి అపరాత్రి లేకుండా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు తక్షణమే స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో నే తమ సేవలను వినియోగిస్తున్నారన్నారు. ఎక్కడైనా చిన్నపాటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామన్నారు.

## కళ్ళకు గంతలు కట్టుకొని అంగన్‌వాడీల నిరసన



దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: అంగన్‌వాడీ కార్యకర్తల నిరవధిక సమ్మెలో భాగంగా గురువారం సమ్మె శిబిరం వద్ద కళ్ళకు గంతలు కట్టుకొని తమ నిరసనను తెలియజేశారు. అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్‌ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు రెవెన్యూ కార్యాలయం వద్ద తలపెట్టిన సమ్మె నాల్గొవ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో సమ్మె శిబిరం వద్ద సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రూ.26వేల వేతనం ఇవ్వాలని, పెన్షన్, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద భీమా రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన మండల స్థాయి క్రీడా పోటీలు



దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం



ప్రారంభమయ్యాయి. స్థానిక ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ క్రీడా పోటీలను జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. కాగా అండర్ 14, అండర్ 17 విభాగాల్లో విద్యార్థిని, విద్యార్థులకు పలు రకాల క్రీడా పోటీలు నిర్వహించారు. క్రీడాకారులకు జెడ్పిటిసి క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపిపి సోయం ప్రసాద్, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు, ఎంఇఓ కీసరి లక్ష్మి, పిటి సెక్రటరీ రామనాథం, హెచ్ఎం జుజ్జూరి వెంకటేశ్వరావు, నోడల్ ఆఫీసర్ జగపతి, కాంప్లెక్స్ హెచ్ఎం మస్తాన్ అలీ, పిఇటిలు, పాఠశాలల యాజమాన్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సమ్మెకు టిడిపి మద్దతు

అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:



పలు డిమాండ్‌ల సాధనకై స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో అంగన్‌వాడీ టీచర్‌లు తలపెట్టిన నిరవధిక సమ్మె గురువార నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఈ క్రమంలో సమ్మె శిబిరంను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కాంట్రం స్వామిదొర సందర్శించి అంగన్‌వాడీలకు తన సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, అంకోలు వెంకటేశ్వరావు, నార్లపాటి సుమతి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన



అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఓటు హక్కుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో ముఖ్యమని రాబోయే రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపధ్యంలో యువతీ, యువకులు 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు. అదే విధంగా ఓటు హక్కు విలువను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు నర్సింహారావు, ఇఒ హరికృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పూసుకుంట గ్రామాన్ని సందర్శించిన తహశీల్దార్



దమ్మపేట, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: మండల పరిధిలోని మారుమూల గిరిజన గ్రామమైన పూసుకుంట గ్రామాన్ని స్థానిక తహశీల్దార్ ముజాహిద్దీన్ గురువారం సందర్శించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గిరిజన గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై అవగాహనలో భాగంగా గ్రామాన్ని సందర్శించి గ్రామస్థులతో మాట్లాడారు. గ్రామంలో గల ఓటర్ల వివరాలను తెలుసుకొని ప్రతీ ఒక్కరూ త్వరలో జరిగే ఎన్నికలలో ఏ విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలో వివరించారు. అదే విధంగా 18 సంవత్సరాలు నిండిన వారు కూడా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూ ఉత్తర్వులు



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేస్తూత, పేస్కేల్ వర్తింప జేస్తూ ఉత్తర్వులను జారీ చేసింది. ఇట్టి ఉత్తర్వుల కాపీలను మండలంలోని 14 మంది పంచాయతీ కార్యదర్శులకు స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, ఎంపిడిఓ శ్రీనివాసరావుల చేతుల మీదుగా కార్యదర్శులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన మాట ప్రకారం రెగ్యులర్ చేసి పే స్కేల్ వర్తింపు చేశారని అన్నారు. కెసిఆర్ మాట ఇస్తే తప్పరని చెప్పింది చేసి చూపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఇఒ హరికృష్ణ, శ్రీరామమూర్తి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్‌గా సంగీత



అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త: అశ్వారావుపేట మైనార్టీ బాలికల కళాశాల ప్రిన్సిపాల్‌గా టి సంగీత గురువారం స్థానిక కళాశాలలో బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు కళాశాలలో అధ్యాపక సిబ్బంది ఆమెకు స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించారు. ప్రస్తుతం సంగీత ముస్లిం మైనార్టీ పాఠశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తుండగా అక్కడ గత మూడు సంవత్సరాలుగా 100శాతం ఉత్తీర్ణత శాతంకు, విద్యార్థుల నుండి ఉన్నత మైన ఫలితాలు రాబట్టేందుకు విశేషంగా కృషి చేశారు. దీంతో కళాశాల బాధ్యతలను అప్పగిస్తూ ఆదేశాలు జారీ చేసిన నేపధ్యంలో ఆమె విధుల్లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సంగీత మాట్లాడుతూ కళాశాలలో 100శాతం ఉత్తీర్ణతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, మైనార్టీ విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.




# రుణమాఫీ వివరాలపై జిల్లా వ్యవసాయ అధికారుల ఆరా..!

## -రుణాల రెన్యువల్ పై పరిశీలన-సకాలంలో రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లకు సలహా





కారేపల్లి, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రుణమాఫీకి సంబంధించి వివిధ బ్యాంకుల్లో రైతులకు సంబందించి రుణమాఫీ వివరాలను గురువారం జిల్లా వ్యవసాయాధికారి బి సరిత, మండల వ్యవసాయాధికారి ఉమా మహేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పరిశీలించారు. మండలంలోని వివిధ బ్యాంకుల ద్వారా రుణమాఫీ పొందిన వివరాలు ఇలా ఉన్నాయి.... ఎస్‌బిఐ కారేపల్లి 203మంది రైతులకు సుమారురూ. 7కోట్ల 73లక్షలు, కొమట్లగూడెం ఎస్‌బిఐ సుమారు రూ. కోటి 28లక్షలు, కారేపల్లి సొసైటీ 106మంది రైతులకు రూ. 14లక్షల 6వేలు, మాదారం ఎస్‌బిఐ 600మంది రైతులకు సుమారు రూ. ఐదున్నర కోట్లకు పైగా రుణమాఫీ జరిగినట్లు సమాచారం. కారేపల్లి మాదారం ఎస్‌బిఐ శాఖలకు సంబంధించి బ్యాంకర్లతో రుణమాఫీ అంశంపై సమీక్ష నిర్వహించారు. అనంతరం కొంతమంది రైతుల యొక్క రుణమాఫీ జరిగినటువంటి రైతుల యొక్క డేటాతో రెన్యువల్ జరిగినటువంటి వివరాలను పరిశీలించారు. అదే విధంగా సకాలంలో రైతులకు రుణమాఫీ డబ్బుని అందించాలని బ్యాంకర్లకు కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆదేశాల మేరకు పేరుపల్లి మాదారంలో 15మంది రైతులతో రుణమాఫీ పొందినటువంటి వవరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కే ఉమామహేశ్వర్‌రెడ్డి, వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శివపార్వతి ప్రధమ వర్ధంతి



వైరా, సెప్టెంబర్14, (ప్రభాతవార్త): సిపిఎం తొలి తరం నాయకులు అమరజీవి ముగ్గ రాఘవయ్య కుమారుడు ముగ్గ ప్రభాకర్ భార్య ముగ్గ శివపార్వతి ప్రధమ వర్ధంతిని గురువారం వైరా మున్సి పాలిటీ బ్రాహ్మణపల్లి(ఏజె) లోని స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. శివపార్వతి పెద్ద కుమారుడు ముగ్గ సందీప్ వైరా సిపిఐ(ఎం) పార్టీ పిఎస్-2 శాఖా సభ్యునిగా పనిచేస్తున్నారు. ముగ్గ శివపార్వతి ప్రధమ వర్ధంతి సందర్భంగా బోనకల్‌లోని మానసిక దివ్యాంగుల శరణాలయం శాంతి నిలయం నందు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, కొంగర సుధాకర్, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందిస్తున్న ప్రభుత్వ కళాశాలలు, కలెక్టర్ గౌతమ్



వైరా, సెప్టెంబర్14, (ప్రభాతవార్త): ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారని ఖమ్మం కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. గురువారం ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని సత్యలీన, ఇంజనీరింగ్ సీటు సాధించిన ఆశ్రితలను ఆయన ప్రత్యేకంగా సన్మానించి అభినందించారు. వైరా ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించి ఉచిత ఎంబిబిఎస్ సీటు సాధించేందుకు కృషి చేసిన అధ్యాపకులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్ద పీట వేస్తుందని, ప్రభుత్వ కళాశాలలో విద్యనభ్యసించిన ప్రతిఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఐఈవో రవిబాబు, ఎం.సత్యనారాయణ, అనిల్, శ్రీనివాస్, ఉమాసుందరి, కొప్పిశెట్టి సురేష్, శ్రీకాంత్, వెంకటముత్యం, మధు,రమేష్ పాల్గొన్నారు.

## నాయకులు ముందస్తు అరెస్ట్

కామేపల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త): కామేపల్లిలో ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రజాపంథా, న్యూడెమోక్రసీ నాయకులను గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ఖమ్మం జిల్లా పర్యటన సందర్భంగా ఎన్వీ రాకేష్ (ప్రజాపంథా),కోలా లక్ష్మీనారాయణ (న్యూడెమోక్రసీ)లను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు.అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని పోలీసులు విడుదల చేశారు.

## బిటెక్ విద్యార్థికి ఆర్థిక సహాయం



వైరా, సెప్టెంబర్14, (ప్రభాతవార్త): వైరా పట్టణానికి చెందిన వేమూరి సత్యనారాయణ కుమారుడు వేమూరి సుధీర్ యుఎస్ఏ సౌజన్యంతో నిరుపేద బిటెక్ విద్యార్థికి కొమ్మూరి లయకు గురువారం రూ. 25వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హైదరాబాద్ కళాశాలలో బిటెక్ చదువుతున్న కొమ్మూరి లయకు హాస్టల్ ఖర్చుల నిమిత్తం ఈ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని అన్నారు. కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల మోహన్‌రావు, పినపాక సర్పంచ్ ధేనువకొండ పుల్లంరాజు, కొణిదెన వంశీ, తుమ్మలపల్లి క్రిష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లులు బకాయిలను చెల్లించాలి



కామేపల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త): విద్యుత్ బిల్లులు బకాయిలను వినియోగదారులు చెల్లించి సహకరించాలని కోరుతూ కామేపల్లిలో ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో గురువారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులు ఆధ్వర్యంలో లైన్ ఇన్‌స్పెక్టర్ కేలోత్ శంకర్, లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్, జూనియర్ లైన్‌మెన్ బండారు నాగేశ్వరరావులు మైకు ద్వారా ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఇంటి,వ్యవసాయ బావుల బిల్లులు,బకాయిలను చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.అక్రమ విద్యుత్ వాడకానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## విద్యార్థులకు ప్లేట్ల పంపిణీ

కామేపల్లి, సెప్టెంబర్ 14 (ప్రభాతవార్త): టేకులతండ ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ప్లేట్లను ఎన్ఆర్ఇజిఎస్ ఏపివో అద్దంకి శ్రీరాణి గురువారం పంపిణీ చేశారు.శ్రీరాణి వారి తల్లిదండ్రులు అద్దంకి రామారావు,అనసూయమ్మ జ్ఞాపకార్థం ప్లేట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణిలు విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పారు.విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.ప్లేట్లు పంపిణీ చేసినందుకు ఏపీవో అద్దంకి శ్రీరాణికి విద్యార్థులు,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలోతు రాజా నాయక్, సహ ఉపాధ్యాయులు సవవత్ కిషన్, కార్యదర్శి సురేష్, పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి క్రీడలకు ఎంపిక 6గురు జేడీ ఏవీ విద్యార్థులు



కారేపల్లి, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) : కారేపల్లి సింగరేణి మండలం శాంతినగర్ ఆశ్రమ హైస్కూల్‌లో జరిగిన ఎస్‌జిఎఫ్ క్రీడలలో మాదారం, జెడిఎఫ్ హైస్కూల్‌కు చెందిన 6గురు విద్యార్థులు జోనల్ స్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ జె మాధవి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా మధవరం పాఠశాలలో ఆమె మాట్లాడుతూ.... ఈ క్రీడలలో పాఠశాల నుండి 13మంది విద్యార్థులు పాల్గొనగా 6గురు జోనల్ స్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అనంతరం వివిధ విభాగాల్లో డి సాయి, కిరణ్, టీ వేణుగోపాల్, జె నితిన్, డి సందీప్, గుణశేఖర్, ఎన్ గౌతమ్‌లు ఎంపికైయ్యారన్నారు. ఈ క్రీడలలో విద్యార్థుల ప్రదర్శనతో జోనల్ స్థాయిలో తమ ప్రతిభని కొనసాగిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఈటీ అనంత్‌తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

## ఎమ్మెల్యేను కలిసిన సింగరేణి బీఆర్ఎస్ నేతలు

కారేపల్లి, సెప్టెంబర్ 14, (ప్రభాతవార్త) : సింగరేణి మండలానికి డీఎం ఎఫ్‌టీ నిదులు సుమారు రూ. 6కోట్లతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్లను వైరా నియోజకవర్గ కేంద్రంలో 100పడకల ఆస్పత్రిని నిధులు సమకూర్చడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నా వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ గురువారం కలిసి పూల బోకే అందించి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు,దిశ కమిటీ సభ్యులు సర్పంచ్ బానోత్ కుమార్, సర్పంచ్ మాలోత్ కిషోర్, నాయకులు అజ్మీర వీరన్న, కొణిజర్ల మండల నాయకులు పోట్ల శ్రీను, అడపా పుల్లారావు, సొసైటీ డైరెక్టర్ మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, మండల మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్, యువజన నాయకులు ఎర్రబెల్లి రఘు, బానోత్ కోటి, గ్రామ శాఖల బానోత్ వీరన్న (చక్రం) అంగోత్ మత్రు, వాంకుడోత్ కరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం పునర్నిర్మాణానికి రూ.40వేలు విరాళం



వైరా, సెప్టెంబర్14, (ప్రభాతవార్త): వైరా మండలం స్టేజిపినపాక గ్రామస్థులు తుమ్మలపల్లి కృష్ణారావు, పద్మావతి దంపతులు స్థానిక రామాలయం పునర్నిర్మాణానికి రూ. 40వేలు విరాళంగా గురువారం సర్పంచ్ ధేనువకొండ పుల్లంరాజు అందజేశారు. దీంతో పాటు హైదరాబాద్ సిఎంఆర్ఐటి కళాశాలలో బిటెక్ చదువుతున్న నిరుపేద కుటుంబానికి చెందిన కొమ్మూరి నాగేశ్వరరావు, అరుణ దంపతుల కుమార్తె లయకు రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి కృష్ణారావు, తుమ్మలపల్లి పద్మావతి, వేమూరి సత్యనారాయణ, మార్పు స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి గుడిమెట్ల మోహన్‌రావు, స్టేజిపినపాక గ్రామ సర్పంచ్ ధేనువకొండ పుల్లంరాజు, పంచాయతీ కార్యదర్శి కొణిదెన వంశీ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు అనుమతులు తప్పనిసరి: ఆర్డిఓ అశోక చక్రవర్తి



కల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి అని కల్లూరు ఆర్డిఓ అశోక చక్రవర్తి తెలిపారు. కల్లూరు రెవెన్యూ డివిజన్ పరిధిలోని వేంసూరు, సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ, ఏన్కూరు రెవెన్యూ డివిజన్ల పరిధిలోని అధికారులతో అనుమతి తప్పనిసరి అని ఆర్డిఓ తెలిపారు. విద్యుత్, పోలీస్‌శాఖల. అగ్ని ప్రమాద నివారణ శాఖల అనుమతులు తప్పనిసరి అని, మండపాలలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వారికి అవగాహన కల్పించి, అనుమతులు ఇవ్వాలని కోరారు. నవమి ఉత్సవాల కమిటీల ఆధ్వర్యంలో మండపాలు ఏర్పాటు చేసే వారు ముందుగానే అనుమతులు తీసుకోవాలని, పూజలు ఎన్ని రోజులు నిర్వహిస్తారు, నిమజ్జనం ఎప్పుడు చేస్తారు తదితర వివరాలు కూడా దరఖాస్తులలో వివరించాలని పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీ నుండి వినాయక ఉత్సవాలు జరుగుతున్నందున ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో సభలు, సమావేశాలు నిర్వహించి, క్రమ శిక్షణ పద్ధతలో పూజలు నిర్వహించి, ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డిఓ ఉత్సవ కమిటీలను కోరారు.

# ప్రభుత్వం తక్షణమే నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయండి

## సంక్షేమ పథకాలను పూర్తిగా విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం





తల్లాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

అర్హులందరికీ గృహలక్ష్మి, రేషన్‌కార్డులు, దళితబంధు పథకాలను వర్తింపజేయాలని సిపిఎం ఆధ్వర్యంలో కార్యకర్తలు ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, తహశీల్దార్ వి. రవికుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పేద ప్రజలపై ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్నా తక్షణమే నిత్యావసర వస్తువుల ధరలను అదుపు చేయాలని సిపిఐ ఎం మండల ఇంఛార్జి మాదినేని రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి నేటి వరకు కార్యరూపం దాల్చకుండా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ఇటీవల బిసి ఋణాలు అర్హులైన వారిని విస్మరించి, పార్టీ కార్యకర్తలకు చెక్కులందజేశారని, అధికారులు కూడా ఉత్సవ విగ్రహాల్లాగానే పనిచేస్తున్నారని, గతంలో ఈ పరిస్థితి రాలేదని ఆరోపించారు. గృహలక్ష్మి పథకం క్రింద లబ్ధిదారులను బీఆర్ఎస్ పార్టీ నాయకులకే ఇస్తున్నారని, మైనార్టీలకు ఇంకా ఋణాలు మంజూరు చేయలేదని, నాలుగేళ్ళ నుండి ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదని ఆరోపించారు. సిపిఎం జిల్లా నాయకులు తాతా భాస్కర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామసభలు నిర్వహించి, లబ్ధిదారులను ఎంపిక చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక శాసనసభ్యులు మాత్రం పార్టీ కార్యకర్తలకే ఋణాలు మంజూరు చేస్తామని బహిరంగంగా అంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, షేక్ మస్తాన్, పులి వెంకట నర్సయ్య, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ భవనాన్ని పరిశీలించిన ఎంపి బండి

## -వంద సంవత్సరాలు మన్నికుండేలా భవన నిర్మాణాలు -డిసెంబర్‌లోగా పూర్తి చేస్తాం





సత్తుపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:

నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలోని బస్టాండ్ సమీపంలో ప్రధాన రహదారి పక్కన నూతనంగా అధునాతన టెక్నాలజీతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎక్కడా లేని విధంగా అద్భుతంగా నిర్మిస్తున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులను ప్రముఖ పారిశ్రామిక వేత్త, హెట్రో డ్రగ్ అధినేత, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలల చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో కలిసి గురువారం పరిశీలించారు. జీ ప్లస్ 1 తో నిర్మిస్తున్న ఈ నూతన గ్రంథాలయాన్ని ఎంపి డా.బండి పార్థసారథిరెడ్డి పరిశీలించి అన్ని గదులలో జరుగుతున్న పనులను పరిశీలించి అక్కడ సైట్ ఇంజనీరింగ్‌కు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమా మహేశ్వరరావుకు ఈ నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయాలని, వంద సంవత్సరాలు మన్నిక ఉండే విధంగా నిర్మాణాలు చేసి చరిత్రలో నిలిచి పోయే విధంగా నిర్మాణాలు ఉండాలని బండి పార్థసారథిరెడ్డి సూచించారు. రాజ్య సభ సభ్యులు పార్థసారథిరెడ్డి తన సొంత నిధులతో దాదాపు రూ . 2 కోట్ల అంచనా వ్యయంతో జిల్లాలో ఎక్కడా లేని విధంగా నిర్మించే అధునాతన టెక్నాలజీగల భవనంలో రీడింగ్ రూమ్, లైబ్రరీగది, కంప్యూటర్, డిజిటల్ గది తదితర వసతులతో పాటు గ్రంథాలయ భవనంపైన మీటింగ్‌హాలుతో గ్రంథాలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణాలు పూర్తయిన తరువాత గ్రంథాలయం చుట్టూ వైట్ కలర్‌తో మరియు లోన మంచి కలర్‌లతో గదులను ఏర్పాటు చేయాలని నిర్మాణాలు కూడా ఈ డిసెంబర్ మొదటి వారం లోగా పూర్తయ్యే విధంగా చూడాలని సైట్ పూర్తిగా వైట్ సైట్ ఇంజనీరింగ్‌కు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఉమా మహేశ్వరరావులకు ఎంపి చైర్మన్ పార్థసారథిరెడ్డి సూచించారు. గ్రంథాలయ నిర్మాణానికి దాదారు రూ. 2 కోట్లు నిధులు సమకూరుస్తున్న ఎంపి బండి పార్థసారథిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మారుమూల గ్రామాలలోని నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు చదువుల తల్లిలా ఈ గ్రంథాలయం అందుబాటులో ఉండేలా నిర్మిస్తున్నారని ఇది విద్యార్థినీ, విద్యార్థులతో పాటు నిరుద్యోగులైన యువతీ, యువకులు ఈ గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడతుందని ఎమ్మెల్యే అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, సత్తుపల్లి సీఐ జె. మోహన్‌బాబు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, మోదుగు పుల్లారావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు యాగంటి శ్రీను, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, అనీల్, బీఆర్ఎస్ నాయకులు ఎస్. హరికృష్ణారెడ్డి, మోరంపూడి ప్రసాద్, బాలాజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 17న కాంగ్రెస్ సభకు తరలి రండి :కాంగ్రెస్ నేత సుధాకర్

సత్తుపల్లి, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:

ఈ నెల 17వ తేదీన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాదు సమీపంలో తుక్కుగూడ గ్రామంలో నిర్వహించ తలపెట్టిన విజయభేరి సభకు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ గురువారం పిలుపునిచ్చారు. 17న జరిగే ఈ మహాభేరి విజయ సభకు రాజీవ్‌గాంధీ ప్రాంగణంగా నామకరణం చేశారని ఇట్టి బహిరంగ సభకు ఏఐసిసి అధినేత్రి సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు రాహుల్‌గాంధీ, ఏఐసిసి కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున్ కార్గే మరియు ప్రియాంక గాంధీ, వీరితో పాటు రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, టీపీసీసీ ఎన్నికల ప్రచార కో కన్వీనర్ పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఇతర కాంగ్రెస్ ప్రముఖులు హాజరవుతున్న ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి రావాలని సుధాకర్ పత్రికలకు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కళలను సాహకారం చేసిన సోనియా గాంధీ నాలుగున్నర కోట్ల ప్రజల తరుపున కాంగ్రెస్ పార్టీని గెలిపించి కృతజ్ఞతలు తెలిపేందుక ఈ సభ నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు.




## అంగన్‌వాడీలకు నోటీస్‌లు



కల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

కల్లూరు మండల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు నోటీస్‌లు గురువారం అందజేసినట్లు సిడిపిఓ కృష్ణకుమారి తెలిపారు. తల్లులు, పిల్లలు, గర్భిణీ, స్త్రీలకు అందించాల్సిన పౌష్టికాహారం ఆహార భద్రత చట్టప్రకారం తప్పనిసరిగా అందించాలని, దీని వలన వారు నష్టపోతున్నారని, రెండు రోజుల్లో అంగన్‌వాడీ కేంద్రాల తాళ్ళపు చెవులను ఇవ్వనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ నోటీస్‌లు కేంద్రాల గోడలకు అంటించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి స్థానిక సర్పంచ్‌లు, పాలకవర్గం స్థానిక ఉద్యోగులు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పౌష్టికాహారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలలో ఏసిడిపిఓ రత్తమ్మ, బేగం, పర్యవేక్షకులు సుజాత, భవాని, విజయలక్ష్మిలతో సమావేశం ఏర్పాటు చేసి తదుపరి చర్యలకు సిద్ధమయ్యారు.

## దళితబంధు కోసం రోడ్డెక్కిన మహిళలు



కల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

మండల పరిధిలోని నారాయణపురం, కొర్లగూడెం గ్రామాల దళిత మహిళలు దళిత బంధు కోసం గురువారం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఆయా గ్రామాల మహిళలు తమకు అనుకూలమైన వారికే దళితబంధు నిర్ణయించినట్లు గ్రామాలలో చర్యలు జరుగుతున్నాయని, దళితబంధు దళారుల పాలు కాకుండా, రాజకీయ బంధు కాకుండా అర్హులకు అందించాలని కోరుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు ఎస్సై రఘు జోక్యం చేసుకుని శాంతింపజేసి, వారికి అవగాహన కల్పించారు. అనంతరం రాకపోకలు పునరుద్దరించారు.

## పురుగు మందులు, ఎరువుల దుకాణాల తనిఖీలు



తల్లాడ, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి వ్యవసాయ సహాయ సంచాలకులు యు.నరసింహారావు, తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్‌లు గురువారం తల్లాడలోని పలు పురుగు మందులు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లనుద్దేశించి మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా స్టాక్ బోర్డు ఏర్పాటు చేసుకోవాలని, అమ్మకాలు జరిపినప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, ప్రభుత్వ అనుమతి ఉన్న ఎరువులు, పురుగు మందుల అమ్మకాలు జరపాలని, నిబంధనల ప్రకారం రిజిస్టర్లు నిర్వహించాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు, పురుగు మందుల అమ్మకాలు జరపాలని సూచించారు.

# బిజేపి ధర్నా, రాస్తారోకో

<u>నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:</u>

రాష్ట్రంలో నిరుద్యోగ యువకుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఉపవాసదీక్ష చేస్తున్న రాష్ట్ర బిజేపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అక్రమంగా పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం నేలకొండపల్లి లోని

పిఎస్సార్ సెంటర్ నందు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అలాగే, ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి పై వారు నినాధాలు చేస్తూ ప్రభుత్వ

దిష్టిబొమ్మను దగ్దం చేసారు. ఈ సందర్భంగా బిజేపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఉపవాసదీక్ష చేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని అరెస్టు చేయడం హేయమైనచర్య అని ఆయన అన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సిఎం కేసిఆర్ నిరుద్యోగ యువకులను నిండా ముంచారని ఆయన చెప్పారు. నిరుద్యోగ



యువకులకు న్యాయం జరిగేంత వరకు బిజేపి ఉద్యమిస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ అవినీతి, కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడేరోజులు దగ్గర పడ్డాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్, బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, బిజేపి మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి మైనార్టీమోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, జిల్లా,మండల బిజేపి నాయకులు భవనాసి దుర్గారావు, కోటి హనుమంతరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, కాళింగ వెంకటేశ్వర్లు, మన్నె రాధాకృష్ణ, నాగాచారి, చల్ల మల్లేష్, కాసాని ఉదయ్, పోలంపల్లి వీరబాబు, గోపి, నలమాస శ్రీనివాసరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఒక్క అసెంబ్లీ సీటు కూడా బీఆర్ఎస్ గెలవలేదు... భట్టి

<u>ముదిగొండ, సెప్టెంబర్ 14,ప్రభాతవార్త</u>

ఖమ్మం జిల్లా రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగినటువంటి ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ ఒక సీటు కూడా గెలవలేదని సీఎల్పీ నేత మధిర శాసన సభ్యులు భట్టి విక్రమార్క అన్నారు. ముదిగొండ మండలంలోని వెంకటాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఇక్కడ ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య రాజ్యమని ఇది హారీష్‌రావు జాగిరి కాదు... కేసీఆర్ జాగిరి అంతకన్నా కాదని... మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం.. ఇక్కడ ప్రజలనుద్దేశించి మిగతా రాజకీయ పార్టీల గురించి మీరు మాట్లాడటం సరైనది కాదని ప్రతిసారి మాట్లాడితే





90సీట్లు మావే అంటారు. తెలంగాణ ప్రజలు త్వరలోనే మీకు బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. ప్రారంభోత్సవాలకి శంకుస్థాపనకి వచ్చి పోయే వారికి ఖమ్మం జిల్లా రాజకీయాలు ఏం తెలుస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆస్పత్రిలలో డాక్టర్, నర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేయ్... ప్రజల ఇబ్బంది పడుతున్నారనని, ఆరోగ్య శాఖ మంత్రిగా నీకు ఇచ్చిన బాధ్యతలు ముందు సక్రమంగా నిలబెట్టుకోమని భట్టి విక్రమార్క విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

<u>కామేపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త :</u>

ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు రాంరెడ్డి దామోదర్‌రెడ్డి జన్మదిన వేడుకలను కామేపల్లి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ముచ్చర్ల గ్రామ కమిటీతో పాటు కాంగ్రెస్ శ్రేణులు,రాంరెడ్డి కుటుంబ అభిమానుల సమక్షంలో గురువారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీలో ఎదురులేని నాయకుడిగా అభిమానించే ప్రజలను, నమ్ముకున్న కాంగ్రెస్ కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటూ వస్తున్న పెద్దాయన ఎన్ని కష్టాలు ఎదురైనా... అదరని, బెదరని గుండె ధైర్యంతో పౌరుషాలకు పెట్టింది పేరుగా నిలిచిన టైగర్ దామన్న మళ్ళీ ఎమ్మెల్యేగా గెలిచి తన రాజకీయ ప్రస్థానాన్ని నమ్ముకున్న ప్రజలకు అంకితం ఇవ్వాలని మనస్పూర్తిగా కోరుకుంటూ ఆయన జన్మదిన వేడుకలను సంబురంగా జరుపుకున్నారు.భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఘనంగా నిర్వహించిన ఈ వేడుకలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి



గోపాల్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు, ఇల్లందు నియోజకవర్గ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్, మండల అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, జిల్లా నాయకులు మద్దినేని రమేష్‌బాబు, ఎంపీటీసీలు రాంరెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, సర్పంచ్‌లు కిన్నెర నాగయ్య, ఉప సర్పంచ్ భూక్యా సునీతశ్రీరాములు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు రాయబారపు కవిరాజు,సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆలోత్ మోహన్,



ముచ్చర్ల గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి శ్రీను, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిరిపురపు రవి, నల్లమోతు వెంకట నర్సయ్య, గాడేపల్లి సైదులు, సిరిపురపు కొటయ్య, ఎరుకుల రమేష్, సిరిపురపు రామరావు, గాడేపల్లి నర్సయ్య, కనకపూడి వీరస్వామి, కోల వెంకటేశ్వర్లు, షేక్ దస్తగిరి, గాడేపల్లి నాగమణి, రేగళ్ళ అంజయ్య, దాసరి రమణ, శంషుద్దీన్, సాయల బుజ్జి, యువజన కాంగ్రెస్ నాయకుల మాలోత్ భావుసింగ్, మాలోత్ ప్రేమ్‌కుమార్, అశోక్, వెంకటేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట

<u>ఆలేరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త:</u>

బీఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పెద్దపీట వేస్తుందని బీఆర్ఎస్ పట్టణ మహిళా అద్యక్షురాలు సీసా మహేశ్వరీ అన్నారు. ఆలేరు మహిళ భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలు నిదులు మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తున్నామని, మహిళా భవన నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ వహించి సహకరించిన స్తానిక ఎమ్మెల్యే శ్రీమతి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహిళల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని కొనియాడారు.





## అంగన్‌వాడీ టీచర్‌ల ముందస్తు అరెస్టు



<u>నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:</u>

రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి టి.హరీష్‌రావు జిల్లా పర్యటన దృష్ట్యా పలువురు అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.కోటేశ్వరిని, మరి కొందరు అంగన్‌వాడీ టీచర్‌లను, సిబ్బందిని గురువారం నేలకొండపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్‌లు, సిబ్బంది పోలీసు స్టేషన్ వద్ద ఆంధోళన నిర్వహించారు. అక్రమంగా అరెస్టు చేసిన అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు కోటేశ్వరి, ఇతర అంగన్‌వాడీ టీచర్‌లను, సిబ్బందిని వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఐటియు మండల కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అక్రమ అరెస్టులను వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు, ఉద్యోగులు, సిబ్బంది ఉమాదేవి, రాజ్యలక్ష్మి, రమ, సత్యవతి, అన్నపూర్ణ, ధనలక్ష్మి, సావిత్రి, రమ తదితరులు పాల్గొన్నారు.

## 3వ రోజుకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి దీక్షలు

<u>నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:</u>

వచ్చే పార్లమెంట్ సమావేశాలలో కేంద్ర బిజేపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నేలకొండపల్లి లోని పిఎస్సార్ సెంటర్ నందు చేపట్టిన రిలేనిరాహారదీక్షలు గురువారం నాటికి మూడవ రోజుకు చేరాయి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నాయకులు పొట్టపింజర బాలస్వామి, తోళ్ళ వెంకన్న, వడ్లమూడి హనుమంతరావు, మాదాసి వెంకన్న, వడ్లమూడి ప్రసాదు, తోళ్ళ వీరబాబు, పొట్టపింజర రవికిరణ్, వినయ్, శ్రీను పాల్గొన్నారు.

## పిఎమ్మార్ ట్రస్టు సేవలు అభినందనీయం



<u>నేలకొండపల్లి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త:</u>

పిఎమ్మార్ ట్రస్టు సేవలు అభినందనీయమని పలువురు వక్తలు ఘనంగా కొనియాడారు. గురువారం నేలకొండపల్లి లోని నాక్ సెంటర్ నందు పెందుర్తి మధుసూదనరావు జన్మదినోత్సవంను పురస్కరించుకుని పలువురు ప్రముఖులకు అవార్డులను ప్రధానం చేసారు. వివిద రంగాలలో విశిష్ట సేవలు అందించిన అరుణ, రామారావు, అచ్యుతరామారావు, గణపతిరావులను శాలువాలు కప్పి సన్మానించి అవార్డులను, జ్ఞాపికలను అందచేసారు. ఈ సందర్భంగా పిఎమ్మార్ ట్రస్టు ఉపాధ్యక్షుడు ఎస్‌విఆర్ పురుషోత్తమరావు మాట్లాడుతూ ఏయే రంగాలలో మధుసూదనరావు పని చేసారో ఆయా రంగాలలో సేవలు అందించిన వారికి అవార్డులు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నాక్ డైరెక్టర్ వెంకట్‌రాజు, పిఎమ్మార్ ట్రస్టు సభ్యులు నరేంద్రస్వరూప్, విజయ్, ప్రసాదు, ప్రగతి, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- 37 కేంద్రాలు... 8717 మంది అభ్యర్థులు**

**- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**- అభ్యర్థుల కోసం డీఈవో కార్యాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 14 – ప్రభాతవార్త:

జిల్లాలో శుక్రవారం జరగనున్న టెట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు అధికారులు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అభ్యర్థులు ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా చూడాలని, అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాలని, ఆలస్యం చేయవద్దని, అవకాశాలు మళ్లీ మళ్లీ రావవని అన్నారు. జిల్లాలో టెట్ పరీక్ష నిర్వహణకు 37 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్ష నిర్వహనకు సీటింగ్ ప్లాంట్ తయారు చేయాలని అన్నారు. ఈనెల 15వ తేదీ ఉదయం 9.30 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు మొదటి పేపర్, మద్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండో పేపర్ పరీక్ష



నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఉదయం నిర్వహించే మొదటి పేపర్ పరీక్షకు 37 కేంద్రాలు, సాయంత్రం నిర్వహించే పరీక్షకు 29 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, మణుగూరు, భద్రాచలంలో ఏర్పాటు చేసిన 37 పరీక్ష కేంద్రాల్లో 8717 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు చెప్పారు. కొత్తగూడెంలో 16 కేంద్రాలు, పాల్వంచ మున్సిపాలిటీలో 6 కేంద్రాలు, మణుగూరులో 8, భద్రాచలంలో7 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేందుకు అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పరీక్ష నిర్వహణకు 380 మంది ఇన్విజిలేటర్లు, 148 మంది హాల్ సూపరింటెండెంట్‌లు, 37 మంది శాఖా పరమైన అధికారులు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లు, 9 రూట్లకు 9 మంది రూట్ అధికారులు, 9 మంది ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులను నియమించినట్లు చెప్పారు. ప్రతీ కేంద్రంలో సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని, సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రతీ పరీక్షా కేంద్రంలో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటుతో పాటు తగినన్ని మందులను సిద్దంగా ఉంచాలని అన్నారు. సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించబడవని, నిశిత పరిశీలన తర్వాత పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఉంటుందని చెప్పారు. టెట్ పరీక్షకు సంబందించి అభ్యర్థులకు ఏవైనా సలహాలు, సందేహాలు ఉంటే డీఈవో కార్యాలయం హెల్ప్ డెస్క్‌ను కానీ కంట్రోల్ రూమ్ నంబర్ సాయికృష్ణ – 9396654181 నంబర్‌కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని స్పష్టం చేశారు.



## మంత్రి కేటీఆర్‌ను కలిసిన ప్రభుత్వ విప్ రేగా

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:

తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ, పురపాలకశాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును గురువారం ప్రభుత్వవిప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హైదరాబాద్‌లోని ప్రగతిభవన్ నందు కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఇటీవల రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ పినపాక నియోజకవర్గ బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థిగా రేగా కాంతారావుకు టికెట్ ఇవ్వడంతో నియోజకవర్గ ప్రజల తరుపున మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఓసీని పరిశీలిస్తున్న సింగరేణి డైరెక్టర్(ఆపరేషన్)

## మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్లు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్14:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గురువారం సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్) ఎన్‌వీకే.శ్రీనివాస్, డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు ఓసీ, పీకేఓసీ–4 గనులను సందర్శించి వ్యూపాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియతో పాటు యంత్రాల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పీఓలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, ప్రాజెక్టు ఇంజినీరు వీరభద్రుడు, రవీందర్, డి.శ్రీనివాస్, భాస్కర్‌రావు, సీహెచ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి

## పర్సనల్ విభాగంలో అధికారుల బదిలీలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 14 – ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ పర్సనల్ విభాగంలో పని చేస్తున్న 8 మంది అధికారులను బదిలీ చేస్తూ జీఎం పర్సనల్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్పోరేట్ ఈఈ అండ్ సీఎస్ఆర్ విభాగంలో డీవైజీఎంగా ఉన్న విలాస్ శ్రీనివాస పోత్దార్‌ను కార్పోరేట్ పీఎం వింగ్‌కు, కార్పోరేట్ పీఎం వింగ్‌లో డీవైజీఎంగా ఉన్న అజయ్‌కుమార్‌ను ఐఆర్ వింగ్‌కు బదిలీ చేశారు. జైపూర్‌లోని ఎస్‌టీపీపీలో ఉన్న డీఎైజీఎం కేశ నారాయణరావును కార్పోరేట్ ఈఈ, సీఎస్ఆర్ విభాగానికి, భూపాలపల్లి ఏరియా పర్సనల్ మేనేజర్‌గా ఉన్న బి.శివకేశవరావును కొత్తగూడెం ఏరియా పర్సనల్ విభాగానికి బదిలీ చేశారు. కొత్తగఊడెం ఏరియా పర్సనల్ మేనేజర్‌గా ఉన్న కిరణ్ బాబును ఆర్జీ1కు బదిలీ చేశారు. మణుగూరు ఏరియా డీవైపీఎంగా ఉన్న బొశ్వనాథ్ అవినాష్‌ను కొత్తగూడెం ఏరియాకు బదిలీ చేశారు. రామగుండం3 ఏరియా సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌గా ఉన్న బండారి మురళిని మణుగూరు ఏరియాకు, ఆర్జీ2 ఏరియా సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌గా ఉన్న మండల శ్రీనివాస్‌ను బెల్లంపల్లి ఏరియాకు బదిలీ చేశారు. బదిలీ అయిన అధికారులు ఈ నెల 23వ తేదీలోపు విధుల్లో చేరాలని అన్నారు.

## గిరిజన విద్యార్థుల భవిష్యత్ మార్గదర్శకాలకై అవగాహన కార్యక్రమాలు

**-విద్యార్థులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలి**

**-ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజన విద్యార్థుల భవిష్యత్ మార్గదర్శకాలకై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. గురువారం ఐటీడీఏ ఆవరణలో నిర్మాణ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పిస్తున్న వాహనాన్ని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వెరీజాన్ కంపెనీ నిర్మాన సంస్థకు అందించిన వాహనం ద్వారా ఐటీడీఏ పరిధిలోని గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో వసతి గృహాలలో



ఈనెల 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు 9వ తరగతి నుండి డిగ్రీ వరకు విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు భవిష్యత్తు మార్గదర్శకలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. సంబంధిత ప్రధానోపాధ్యాయులు హాస్టల్ వార్డెన్లు దీనికి సంబంధించిన అంశాలను విద్యార్థులకు అర్ధమయ్యే రీతలో ఈ పవర్ ప్రజెంటేషన్ ద్వారా చూపిన చిత్రాలను మరల పిల్లలకు తెలియజేయాలని, ఈ సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రంమలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎసిఎంఓ రమణయ్య, నిర్మాణ ఆర్గనైజేషన్ సీనియర్ కౌన్సిలర్ కళింగ జూనియర్ కౌన్సిలర్ సాయిబాబా, పైలట్ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణతే ధ్యేయం

**-విద్యాభివృద్ధి కొరకు వందరోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయండి**

**-ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్**

భద్రాచలం ప్రభాతవార్త:



గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధి కొరకు వందరోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసి పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలలకు మంచి పేరు వచ్చేలా చూడాలని ఐడీటీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. గురువారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్‌లో వందరోజుల ప్రణాళికపై తీసుకోవాల్సిన చర్యల గురించి సంబంధిత ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ శాఖ మిషనర్ ఉత్తర్వులు, ఆదేశానుసారం గణితము, సాంఘిక శాస్త్రము, సంబంధించిన సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి జనవరి 10వ తేదీ వరకు రెగ్యులర్‌గా సబ్జెక్టులు కంప్లీట్ చేయాలని, జనవరి 11 నుంచి మార్చి వరకు పిల్లల యొక్క వంద రోజుల ప్రణాళికపై యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆయన అన్నారు. ముఖ్యంగా గణితంలో లెక్కల సూత్రాలు, డయాగ్రమ్స్, ప్రశ్నాపత్రాలు తయారు చేసి విద్యార్థులకు తప్పనిసరిగా బోధించాలని, ఏ ఒక్క విద్యార్థి పదవ తరగతిలో ఫెయిల్ కాకుండా పట్టుదలతో చదివి స్టేట్ ర్యాంకు వచ్చేలా చూడాలని, ప్రస్తుతం అభ్యాసికాలు, వర్క్ బుక్ దాదాపు 2000 ప్రశ్నాపత్రాలు ఉండే విధంగా వేరే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుల చేత రూపొందించాలని, రెగ్యులర్‌గా బోధిస్తున్న పాఠ్యాంశాలు తప్పనిసరిగా జనవరి మాసంలో పూర్తయ్యే విధంగా సంబంధిత హెచ్‌ఎంలు, సబ్జెక్టు టీచర్లు చూసుకోవాలని, ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన సంబంధిత ఉపాధ్యాయులపై శాఖ పరమైన చర్యేలు తీసుకోవడం జరుగుతుందని, అందుకు ప్రతి ఒక్కరు ప్రత్యేక బాధ్యత తీసుకొని వందరోజుల ప్రణాళికను విజయవంతం చేసి పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులు తప్పనిసరిగా ప్రతి పాఠశాలలో మొదటి ర్యాంకు వచ్చేలా పాస్ అయ్యే విధంగా అందరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఎసిఎంఓ రమణయ్య, సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.